ప్రజాశక్తి

శనివారం 14 జనవరి 2023 8 పేజీలు


గుంటూరు


పల్నాడు

సంక్రాంతి సందడి


గుంటూరు రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ

- ఊరూర సంబరాలు
- మార్కెట్‌లో పెరిగిన కొనుగోళ్లు
- దేశ, విదేశాల నుంచి తరలివచ్చిన జిల్లా వాసులు
- బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిట

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. సంబరాల పేరుతో రేపల్లె నియోజకవర్గంలో కోడిపందాలు, జూదం నిర్వహిస్తున్నా పోలీసులు చూసిచూడనట్టు వ్యవహరిస్తున్నారు. సెలవుల నేపథ్యంలో విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం వరకూ సంబరాలు నిర్వహించారు. గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో సంబరాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. రెండ్రోజులుగా గ్రామాల్లోనూ సంబరాలు నిర్వహిస్తున్నారు. పలు చోట్ల కోడి పందాలు కూడా ప్రారంభం అయ్యాయి. పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థిక స్థితిగతులు ఎలా ఉన్నా దేశ, విదేశాలు, ఇతర ప్రాంతాల్లో ఉన్న కుటుంబ సభ్యులు వచ్చే పెద్ద పండుగ కావడంతో చాలా మంది ఉన్నదాంట్లోనే ఎంతో కొంత పండగకు ఖర్చు చేస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి 50 నుంచి 70 వేల మంది వరకూ సంక్రాంతికి జిల్లాలోని వారి కుటుంబ సభ్యుల వద్దకు జిల్లాకు చేరుకుంటున్నారు. దీంతో జిల్లాలో మార్కెట్‌లన్ని కిటకిటలాడుతున్నాయి. వస్త్ర దుకాణాలు, స్వీట్ హోంలు, కిరాణా, ఫ్యాన్సీ దుకాణాల్లో రద్దీ పెరిగింది.

గతంలో అయితే సంక్రాంతికి నెల రోజులకు సరిపడా పండివంటలు చేసుకునే వారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అరిశెలు, ఇతర పిండి వంటలు తయారీకి

2లో



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలియజేస్తున్న ఉపాధ్యాయులు

అసంబద్ధ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి

డిఇఒ కార్యాలయం, కలెక్టరేట్ ఎదుట ఫ్యాప్టో నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయుల తాత్కాలిక పని సర్దుబాటును వ్యతిరేకిస్తూ ఫ్యాప్టో రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం గుంటూరు డిఇఒ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు ఆందోళన నిర్వహించారు. అనంతరం ర్యాలీగా కలెక్టరేట్‌కు వెళ్లి, జెసి రాజకుమారికి వినతిపత్రం అందజేశారు. పని సర్దుబాటు, తాత్కాలిక ప్రమోషన్లు చేపడుతూ విద్యాశాఖ విడుదల చేసిన ఆదేశాలు అస్పష్టంగా, అసంబద్ధంగా ఉన్నాయని నాయకులు విమర్శించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ ఎం.కళాధర్ మాట్లాడుతూ ఆర్థిక అనుమతులు లేకుండా, సర్వీసు నిబంధనల్లో లేని విధంగా పదోన్నతి పొందిన వారికి రూ.2500 అలవెన్స్ ఇస్తామని చెప్పటం ఉపాధ్యాయుల్ని మోసం చేయటమే అవుతుందన్నారు. భవిష్యత్‌లో ఇదే దుష్ట సంప్రదాయ కొనసాగే అవకాశం ఉందన్నారు. ప్రమోషన్‌కు, సబ్జెక్ట్ కన్వర్షన్‌కు అంగీకారం తెలిపిన వారికి ప్లేసులు చూపించలేదన్నారు. దీనిపై కోర్టులో కేసు నడుస్తుందని, ఈలోగా విద్యాశాఖ అడ్డగోలుగా స్పష్టత లేని మెమోలు ఇస్తూ ఉపాధ్యాయుల్ని గందరగోళానికి గురి చేస్తోందని విమర్శించారు. మూడేళ్లుగా అసంబద్ధ జీవోలతో విద్యారంగాన్ని సర్వనాశనం చేస్తోందని విమర్శించారు. సంఘాలతో చర్చించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తూ అస్పష్టమైన జీవోలు ఇవ్వటాన్ని ఫ్యాప్టో

2లో


వైభవంగా ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు

4 లో

కోడి పందేల నిరోధానికి చర్యలు

8 లో

మండలాలు, డివిజన్ల వారీగా పర్యవేక్షణ బృందాలు : గుంటూరు జిల్లా కలెక్టర్

క్లాస్-3 ఉద్యోగులుగా ఆరోగ్య మిత్రలు

గుర్తింపు కోసం వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకి వినతి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఆరోగ్యశ్రీ పథకం క్రింద పనిచేస్తున్న ఆరోగ్య మిత్రలను క్లాస్-3 ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతన స్కేలును చెల్లించాలని ఆరోగ్య మిత్రుల జెఎసి ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు ఎం.బుజ్జి, జె.కిరణ్ కుమార్, రాంబాబు కోరారు. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కృష్ణబాబును శుక్రవారం సచివాలయంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. 15 ఏళ్లుగా పనిచేస్తున్న ఆరోగ్య మిత్రులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, రోగి వైద్యశాలకు వచ్చినప్పటి నుంచి తిరిగి ఇంటికి వెళ్లిన తర్వాత కూడా వారి యొక్క క్షేమాలు తెలుసుకొనే ఆరోగ్య మిత్రులకు ఉద్యోగ భద్రత లేదని చెప్పారు. కనీస వేతనాలు, ప్రమోషన్లు లేవని అన్నారు. ఆరోగ్య మిత్రులుగా కొనసాగుతున్న వారిలో అత్యధికంగా డిగ్రీలు, ఉన్నత విద్యార్హతలు కలిగిన వారు ఉన్నారని, వారంతా సరైన వేతనాలు లేక కుటుంబ భారంతో మానసిక వేదములకు గురవుతున్నారని తెలిపారు.

2లో



పందేనికి సై..!

- కోడిపందేలు, పొట్టేళ్ల పోటీలకు రంగం సిద్ధం
- పక్క జిల్లాలతో పాటు తెలంగాణా నుంచి కూడా
- జూదరులు వస్తారని అంచనా..

ప్రజాశక్తి-రేపల్లె

జూదరులు పందెం కోళ్లను సంక్రాంతి సమరానికి సిద్ధం చేస్తున్నారు. మరోపక్క పోలీసులు కేసులు పెడతామని.. హెచ్చరిస్తున్నా.. లెక్కచేయడం లేదు. మూడు రోజులు కోలాహలం చేసేందుకు పందెంరాయుళ్లు సిద్ధమవుతున్నారు. బరులను సిద్ధం చేసే పనిలో నిర్వాహకులు బిజీగా ఉన్నారు. పందేలకు గుంటూరు, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలతో పాటు తెలంగాణ నుంచి భారీగా జూదరులు వస్తారనే అంచనాల్లో నిర్వాహకులున్నారు. గురువారం బరుల్లో పొట్టేళ్ల పోటీలను ప్రారంభించారు.

బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గంలోని పెనుమూడి-ఓలేరు మార్గంలోని 216 జాతీయరహదారి పక్కనే ఉన్న వెంచర్లలో పదుల సంఖ్యలో బరులు ఏర్పాటుచేశారు. గురువారం పొట్టేళ్ల పోటీలు, ట్రాక్టర్ రివర్స్ పోటీల పేరుతో జూదక్రీడలు ప్రారంభించారు. నాలుగు రోజుల పాటు పగలు, రాత్రి నిర్వహించేందుకు అధికారపార్టీ మండల నాయకులు అన్ని ఏర్పాట్లూ చేశారు. గుంటూరు, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలతో పాటు తెలంగాణ నుంచి భారీగా జూదరులు వస్తారని అంచనాలు వేసుకొని ఆ స్థాయిలో ఏర్పాట్లు చేశారు. మండలంలోని పెనుమూడితో పాటు మరికొన్ని చోట్ల చిన్న చిన్న బరులను సిద్ధం చేశారు.

పోలీసుల హెచ్చరికలున్నా..

2లో


క్లూస్ టీమ్‌తో జిల్లా ఎస్‌పి ఆరీఫ్

క్లూస్ టీంకు ఎస్‌పి అభినందనలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న చోరీ కేసుల్లో నిందితులను పట్టుకోవడంలో క్లూస్ టీం విభాగంలో పనిచేస్తున్న చురుగ్గా వ్యవహరిస్తున్నారని జిల్లా ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్ పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సిబ్బందిని ఆయన అభినందించారు. ఇటీవల తెనాలిలో జరిగిన దొంగతనం కేసులో క్లూస్ టీం విభాగం దొంగతనం జరిగిన ప్రదేశం లోకి వెళ్లి అక్కడ వేలి ముద్రలు సేకరించి, వాటిలో ఇంతకుముందు ఒక దొంగ తనం కేసులో అరెస్ట్ అయిన ఎడ్లపాడు గ్రామానికి చెందిన పోతురాజు రాజ్ కుమార్ తండ్రి సత్యనారాయణ, ఈ ముద్దాయితో పాటు చిలుమూరి నాగరాజు, పిల్లి సురేష్, అతని వేలు ముద్రలు సరిపోవడం తో అదే విషయాన్ని తెనాలి పోలీస్ వారికి తెలియజేయగా వెంటనే అప్రమత్తమై నిందితులను పట్టుకుని సొత్తు స్వాధీనం చేసుకున్నారని ఎస్‌పి తెలిపారు. క్రైమ్ అదనపు ఎస్‌పి శ్రీనివాసరావు, ఎఆర్ అద నపు ఎస్‌పి కోటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సి ఐ శ్రీ నరసిం హారావు తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - కొల్లిపర

కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1981- 82 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. పాఠశాల అంతా కలియతిరిగి చిన్ననాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. తొలుత దివంగతులైన ఉపాధ్యాయులను తమతో చదువుకున్న మిత్రులను స్మరించుకొని నివాళులర్పించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులైన కొల్లి సూరారెడ్డి, అల్లం బసిరెడ్డి కొల్లిపర పిచ్చి శర్మ లను శాలువాలతో సత్కరించారు. ఆత్మీయ సమ్మేళనం సహకరించిన శ్యామల ప్రసాద్‌రెడ్డి, కొల్లి రాఘవరెడ్డి, సుబ్బయ్య శర్మ, కొండారి కృష్ణారెడ్డి, భీమవరపు శ్రీనివాస్ రెడ్డి, చీడేపూడి సురేష్ రెడ్డి లను సత్కరించారు.

'సైకో పోవాలి .. సైకిల్ రావాలి' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తెనాలి

గతంలో ఎన్నడూ లేని విదంగా అన్ని వర్గాలకు నష్ట కలిగించిన వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడాలని టిడిపి పాలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. స్థానిక కొత్తపేటలోని టిడిపి కార్యా లయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై పన్నుల భారం మోపిందన్నారు. నిత్యా వసరాల ధరలను అదుపుచేయడంలో విఫలమైందన్నారు. సంక్షేమం ముసు గులో దోపిడీ పర్వానికి తెర తీశా రన్నారు. ఇసుక, మద్యం, మట్టి మాఫి యా, జగనన్న కాలనీ భూసేకరణలో భారీ అక్రమాలే వైసిపి ప్రగతి అని ఎద్దేవా చేశారు. రాజకీయ పార్టీల సభలు, సమావేశాలపై కూడా నిషే ధం విధిస్తూ జీవో నెంబర్ ఒకటిని తేవడం, జగన్ సైకో పాలనకు నిదర్శనమన్నారు. కోర్టులు, చట్టాలు ఎన్నిసార్లు అక్షింతలు వేసినా ఏ మాత్రం వారికి లెక్కలేదని విమర్శిం చారు.

నాణ్యమైన నిత్యావసరాల పంపిణీయే లక్ష్యం

అంగన్వాడీ కేంద్రంలో ఉడికిన పప్పును పరిశీలించిన డి.ఎస్.ఓ

ప్రజాశక్తి - నరసరావుపేట

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు, పాఠశాలలకు, అంగ న్వాడి సెంటర్లకు, సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలకు నాణ్యమైన నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తు న్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జి.మోహన్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక రామిరెడ్డిపేటలోని పుర పాలక సంఘ ప్రైమరీ పాఠశాల ప్రాంగణంలో ఉన్న అంగన్వాడి సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. కందిపప్పు ,ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలిం చారు. కందిపప్పు ఉడకబెట్టించి పప్పు నాణ్యతను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడి సెంటర్ లో ప్రభుత్వం సరఫరా చేస్తున్న టెట్రా పాల ప్యాకెట్లు ముద్రణ ధర నిల్వలకు సంబంధిం చిన రికార్డులను పరిశీలించారు. సెంటర్ కు వచ్చే పిల్లలకు అన్నం పప్పు చిక్కి ఎప్పుడెప్పుడు ఎంత మేరకు ఇస్తున్నారో నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎస్ఓ జమీర్ భాష,పౌర సరఫరాల శాఖ మేనేజర్ డి.వరలక్ష్మి, సివిల్ సప్లై డిటి కొండా రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్ శివ పార్వతి తదితరులు పాల్గొన్నారు.


పప్పు నాణ్యత పరిశీలిస్తున్న డిఎస్ఓ

సంక్రాంతి సందడి

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువ సమయం కేటాయించలేకపోతున్నారు. కొంత మంది స్థానికంగా ఉన్న వ్యాపారుల వద్ద వీటిని కొనుగోలు చేసుకుంటున్నారు. మరికొంత మంది తక్కువ మోతాదులోనే అరిశలు, ఇతర పిండి వంటలు తయారు చేసుకుంటున్నారు. గతంలో నేతి అరిశలు తయారీకి ప్రాధాన్యత ఇచ్చే వారు. ఇప్పుడు కొంతమంది మాత్రమే నేతి అరిశలు వండుతున్నారు. పండగకు కనీసం 10 రోజుల ముందు నుంచే గ్రామాల్లో పిండి వంట ఘుమఘుమలు, కమ్మని వాసనలు కనమరుగవుతున్నాయి. సంప్ర దాయంగా వస్తున్న భోగి, సంక్రాంతి, కనుమ పండగలను యథాతథంగా చేసేందుకు ప్రజలు సమాయత్తం అయ్యారు.

రైతులు ధాన్యం ఇంటికి వచ్చిన తరువాత కొత్త బియ్యంతో వంటలు చేయడం సంప్రదాయంగా వస్తోంది. ఇప్పటికే జిల్లాలో మెజార్టీ రైతుల ఇళ్లకు ధాన్యం వచ్చేసింది. భోగి రోజున పిల్లలకు భోగిపండ్లు పోయడం, బొమ్మల కొలువులు కొద్ది మంది ఇళ్లల్లోనే కన్పిస్తు న్నాయి. మకర సంక్రాంతి రోజున పెద్దలకు బట్టలు పెట్టు కోవడం, కమను పండుగ రోజున పశువుల అలంకరణ, మాంసా హారంతో కూడిన బిర్యానీలు చేసేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. కొత్తగా పెళ్లి అయిన కూతరు, అల్లుడు, ఆడపడుచులు, కొడుకు, కోడలు, మనమలు, ఇతర కుటుంబ సభ్యులకు కొత్త బట్టలు పెట్టడం ఒక సంప్రదాయం. దీంతో కొనుగోలు దారులతో కొద్ది రోజులుగా వస్త్ర దుకాణాల్లో రద్దీ నెలకొంది.

గ్రామాల్లో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, కోడిపందాలు, ముగ్గుల పోటీలు, ఉత్సవాలను నిర్వహించేందుకు స్థానికంగా ప్రజలు సిద్ధమయ్యారు. ఇందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. ప్రతి ఇంటా పండగ ఖర్చు రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకూ ఉంటుంది. ఇది వారి స్థాయి బట్టి ఖర్చు పెరుగుతూ ఉంటుంది. ఈ సొమ్ము కూడా అందుబాటులో లేని వారు స్థానిక వ్యాపారులు, ఇతర బంధువుల వద్ద అప్పు చేసి అయినా పండగను వెళ్లబుచ్చేందుకు ప్రయత్నిస్తుంటారు.

ఈ సారి పండగకు ముందు, తరువాత కూడా ప్రభుత్వం వారం రోజులు సెలవులు ఇవ్వడం వల్ల ఇతర ప్రాంతాల నుంచి జిల్లాకు అధిక సంఖ్యలో ప్రజలు తరలి వస్తున్నారు. ప్రధానంగా హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై ప్రాంతాల్లో నివశిస్తున్న జిల్లా వాసులతో పాటు ఇతర దేశాలు, రాష్ట్రాల్లో నివశిస్తున్న వారు కూడా భారీగానే జిల్లాకు విచ్చేశారు. గతంలో ఎక్కడ చూసినా ఇంటింటా, గ్రామీణ ప్రాంతాల్లో రంగవల్లులు, గొబ్బెమ్మలు, పిండివంటలు, హరిదాసుల కీర్తనలు, బంధువుల సందడితో పండుగ వాతావరణం కనిపించేది. ఇప్పుడు కొన్ని గ్రామాల్లో సంక్రాంతి శోభ అంతంత మాత్రంగానే ఉంది.

బస్టాండ్, రైల్వే స్టేషన్లలో పెరిగిన రద్దీ

గుంటూరు రైల్వే స్టేషన్, ఆర్‌టిసి బస్టాండ్‌లో రెండ్రోజులుగా రద్దీ పెరిగింది. శుక్రవారం దూర ప్రాంతాల నుంచి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు వేలాది మంది ప్రయాణికులు గుంటూరు బస్టాండ్‌కు చేరుకున్నారు. దీంతో బస్టాండ్ ప్రాంగణం ప్రయాణికులతో కిటకిటలాడింది. జిల్లాలోని వివిధ డిపోల నుంచి హైదరాబాద్‌కు 130 బస్సులను పంపారు.

వీటితో పాటు తెలంగాణ బస్సులు కూడా గుంటూరు వచ్చాయి. గతంలో మాదిరిగా ఈ ఏడాది టిక్కెట్‌పై 50 శాతం అదనంగా వసూలు చేయాలన్న నిర్ణయాన్ని ఆర్‌టిసి ఉపసంహరించు కుంది. దీంతో విశాఖపట్నం, హైదరాబాద్, బెంగుళూరు, చెన్నయ్ నుంచి వచ్చే వారు ఊపిరిపీల్చు కున్నారు. గుంటూరు, తెనాలి, పొన్నూరు, నర్సరావుపేట, పిడుగురాళ్ల, సత్తెనపల్లి తదితర ప్రాంతాలకు చేరుకున్న విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు వారి స్వస్థలాలకు పయనం అయ్యారు. మరికొంత మంది ఇతర జిల్లాల్లో ఉన్న బంధువుల ఇళ్లకు వెళ్లేందుకు బస్టాండ్ వచ్చారు. అయితే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు లేవు. ఒక బస్సు రాగానే వందలాది మంది పరుగులు పెట్టడం కనిపించింది. బస్సులో సీటు కోసం నానా తంటాలు పడ్డారు. పిల్లలు, లగేజి అధికంగా ఉన్న తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే రైల్వే స్టేషన్‌లో కూడా రద్దీ పెరిగింది. ప్రధానంగా సికింద్రాబాద్ నుంచి వచ్చే రైళ్లన్నీ కిక్కిరిసి కన్పించాయి. రిజర్వేషన్ల బోగీల్లో కూడా రద్దీ విపరీతంగా ఉంది.


గుంటూరు బస్టాండ్‌లో పరిశీలిస్తున్న ఎస్‌పి

బస్టాండ్, రైల్వే స్టేషన్‌ను పరిశీలించిన ఎస్‌పి

సంక్రాంతి పండుగ రద్దీ దష్ట్యా నగరంలో వున్న ఆర్టీసీ బస్ స్టాండ్, రైల్వే స్టేషన్లో తదితర ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి జిల్లా ఎస్‌పి ఆరీఫ్ హాఫీజ్ పర్యటించారు. ప్రయాణికుల భద్రత, ప్రత్యేక సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు మెరుగైన భద్రత ఏర్పాట్లు ప్రత్యేక సిబ్బందితో నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికులు తమ విలువైన ఆభరణాలను, ఇతర ముఖ్య వస్తువులు పాటు మీకు సంభందించిన వాటి పట్ల శ్రద్ధ తీసుకొవాలన్నారు.

పందేనికి సై..!

(మొదటి పేజీ తరువాయి)



ఏటా సంక్రాంతి సమయంలో ముఖ్యంగా తీరప్రాంతంలో జరిగే కోడి పందేలను అడ్డుకొని తీరుతామంటూ పోలీసులు హెచ్చరిస్తుంటారు. పండగకు కొద్దిరోజుల ముందు కాస్త హడావుడి చేస్తారు. కానీ ఆ మూడు రోజులు మాత్రం పోలీస్ స్టేషన్లకు అతి సమీపంలోనే పందేలు జరుగుతున్నా.. చూసీచూడనట్టు ఉంటారు. ఈ ఏడాది కూడా కోడిపందేల నిర్వహణకు అనుమతి లేదంటూ పోలీసులు చెబుతున్నారు. అదే సమయంలో బహిరంగంగానే భారీ ఏర్పాట్లు మరోవైపు సాగుతుండటం గమనార్హం.. ఆర్థిక, రాజకీయ వ్యవహారాలతో ముడిపడిన కోడి పందాల విషయంలో నియంత్రణ సాధ్యమేనా అన్నది చర్చనీయాంశం.

వందలాది పెంపకం కేంద్రాలు

రేపల్లె నియోజకవర్గంలో పందెం కోళ్ల పెంపకం కేంద్రాలు దాదాపు 100కు పైనే ఉన్నాయి. ఒక్కొక్క ఫామ్‌లో 100 నుంచి 150 కోళ్లకు ట్రైనింగ్ ఇస్తున్నారు. సంక్రాంతి సమీపిస్తుండటంతో నియోజకవర్గంలో ఇప్పటికే ఐదు వేల కోళ్లకు పైనే పందేలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. కొన్ని కేంద్రాల్లో స్పెషల్‌గా మేలుజాతి పందెం పుంజులు, పెట్టల నుంచి గుడ్లను పొదిగించి ఆ పిల్లలను జాగ్రత్తగా పెంచుతున్నారు. ఆరు నెలల నుంచి సంవత్సరం వయసు వచ్చే వరకు గుంపులుగా బయట పెంచి తర్వాత నుంచి ఒక్కొక్క పందెం కోడిని విడివిడిగా పెంచుతారు. ఈ పందెం కోళ్లను పెంచడానికి విశాలమైన స్థలాలను లీజుకు తీసుకుంటారు. వాటి కోసం ప్రత్యేకంగా గాబులు, గ్రిల్స్‌తో కూడిన బాక్సులు తయారుచేయిస్తారు.

కోడిపుంజు జాతిని బట్టి పందెం

ముఖ్యంగా పందేలకు ట్రైనింగ్ ఇచ్చే కోళ్ల జాతులు దాదాపుగా 90 వరకు ఉన్నాయి. వీటిలో డేగ, కాకి, కాకిడేగ, నెమలి, కాకి నెమలి, నెమలి డేగ, ఎర్ర కొక్కిరాయి, నెమలి పింగళ, సీతువా, రసింగ్, పచ్చ కాకి, అబ్రాస్, తెల్ల కొక్కిరాయి, పెట్టమారి, కోడి డేగ, నల్ల కొక్కిరాయి, డేగ పూల లాంటి పందెం కోళు ,, జాతులను బట్టే పందెం రాయుళ్లు బెట్టింగులు కాస్తారు. ప్రస్తుత జనరేషన్లో పెర్విన్ తూర్పు, పర్ల, మైల జాతుల కోళ్లను పోటీలకు అధికంగా వినియోగిస్తున్నారు.

అసంబద్ధ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

వ్యతిరేకిస్తుందన్నారు. తక్షణమే పని సర్దుబాటు ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని, ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, స్పష్టమైన బదిలీలు చేయాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జి.మోహనరావు మాట్లాడుతూ సీనియారిటీ ఖాళీల జాబితాలలో పారదర్శకత లేకుండా, ముందస్తుగా జాబితాలు విడుదల చేయకుండా విద్యాశాఖ చేపడుతున్న చర్యలు రహస్య పదోన్నతులుగా ఉన్నాయన్నారు. డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎమ్‌డి.ఖలీద్ మాట్లాడుతూ ఈ ప్రమోషన్లు తాత్కాలికమో, శాశ్వతమో అర్థం కాక ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ఎం.సుబ్బారావు, ఫ్యాప్టో నాయకులు పి.ప్రేమ్‌కుమార్, కె.బసవ లింగారావు, జి.నరసింహారావు, డి.పెదబాబు, ఎం.హనుమంతరావు పాల్గొన్నారు.

క్లాస్-3 ఉద్యోగులుగా ఆరోగ్య మిత్రలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం స్పందించి జీవో 7 ప్రకారం రూ.21,500 వేతనం చెల్లించాలని కోరారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.10 లక్షలు పరిహారం, సాధారణ మరణానికి రూ.ఐదు లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. టిఎ, డిఎ చెల్లించడంతోపాటు ప్రమోషన్లు కల్పించాలని, కారుణ్య నియామకాలకు అవకాశం ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు.


కృష్ణబాబుకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు



మిర్చి నిల్వలు

		బ్యాగులు
మిర్చి దిగుమతి	:	51,975
మిర్చి ఎగుమతి	:	56,280
మిర్చి నిల్వ	:	30,530

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,200 - 25,000
నెం.5	11,000- 21,000
273	13,000 - 22,000
341	10,000 - 23,000
4884	14,000 - 19,500
సూపర్ 10	15,000 - 22,000
నాన్ ఎసి	
తేజ	8,000 - 22,000
బడిగె	11,000 - 28,000
దేవనూరు డీలక్స్	9,000- 22,500
తాలుకాయలు	4,000 - 13,000
	ఎసి
334	12,000 - 20,000
341	13,000 - 13,000
సూపర్ 10	17,000 - 17,000
తేజ	13,500 - 18,000
దేవనూరు డీలక్స్	19,200- 20,000
తాలుకాయలు	4,500 - 11,500

ప్రభుత్వ డిగ్రీ కాలేజీ స్థలం ఆక్రమణకు యత్నం

- వినుకొండలో రియల్టర్ల అక్రమం
- అడ్డుకున్న కాలేజీ సిబ్బంది
- నిర్మాణ పనులు నిలిపివేసిన రెవెన్యూ అధికారులు





ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూమి లో కొందరు రియల్టర్లు శుక్రవారం అక్రమంగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూమి కబ్జాకు గురైందంటూ గతంలో విద్యార్థి సంఘాల నాయకులు హైకోర్టును ఆశ్రయించగా స్టే ఆర్డర్ ఇవ్వడం జరిగింది. అయితే ఇటీవల కాలేజీ వెనుక వేసిన వెంచర్ నిర్వాహకులు, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కలిసి నూజెండ్ల రోడ్డు నుండి డిగ్రీ కాలేజీ స్థలంలో తారు రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు పనులు ప్రారంభించారు. ట్రాక్టర్ డోజర్లు తో రోడ్డు మార్గాన్ని శుభ్రపరిచి రోడ్డు మెటీరియల్ను పోశారు. సమాచారం తెలుసుకున్న కాలేజీ సిబ్బంది రోడ్డు నిర్మాణ పనులు అడ్డుకునే ప్రయత్నం చేయగా రియాల్టర్లు వారిపై దౌర్జన్యానికి దిగారు. దీంతో కళాశాల సిబ్బంది విను కొండ తాసిల్దార్ కిరణ్ కుమార్కు ఫిర్యాదు చేయడంతో వీఆర్వో రామాంజనేయులు, ఆర్ఐ రవి లు రంగ ప్రవేశం చేసి రోడ్డు నిర్మాణ పనులు నిలిపియాల్సిందిగా ఆదేశించారు. తాము ప్రైవేటు వెంచర్ల నుండి తమ వెంచర్కు రోడ్డు వేసు కుంటున్నామని, కాలేజీ స్థలంలో రోడ్డు వేయట్లేదు అంటూ రెవిన్యూ ఉద్యోగులతో వాదనకి దిగడంతో కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది. కోర్టు విభాగంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూమిలో ఎటువంటి నిర్మాణాలు చేయటానికి వీల్లేదంటూ రెవెన్యూ అధికారులు ఆదేశించడంతో పనులు నిలిపివేశారు. డిగ్రీ కాలేజీ స్థలంలో ఎటువంటి పనులు జరపడానికి వీల్లేదని రెవెన్యూ సిబ్బంది హెచ్చరించారు.



బుర్రిపాలెం రోడ్డులో పోలీసులకు పట్టుబడ్డ మందుబాబులు

బహిరంగంగా మద్యం సేవిస్తున్న యువకులపై కేసు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే సహించేది లేదని రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు చెప్పారు. తరచుగా దాడులు చేస్తున్న రూరల్ పోలీసులు, గురువారం అర్ధరాత్రి బుర్రిపాలెం రోడ్డు, పరిమి రోడ్డులో తనిఖీలు నిర్వహించారు. దాదాపు 10 మంది యువకులు రోడ్ల వెంట మద్యం సేవిస్తున్న విషయాన్ని గమనించి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిపై ఐపిసి 290 సెక్షన్ కింద కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇబ్బందికరమైన పరిస్థితులుంటే పోలీసులకు సమాచారమివ్వాలని ప్రజలకు సూచించారు.

చోరీల నియంత్రణకు ఎల్‌హెచ్‌ఎంఎస్

మంగళగిరి పట్టణ సిఐ

ప్రజాశక్తి-మంగళగిరి

సంక్రాంతి సందర్భంగా లేదా మరేదైనా ఇతర సందర్భాల్లోనూ ఊళ్ల కు వెళ్లేవారు ముందస్తుగా పోలీసుల కు సమాచారం ఇస్తే లాక్డ్ హౌస్ మాని టరింగ్ సిస్టం (ఎల్‌హెచ్ ఎంఎస్) ద్వారా ఆయా గృహాలకు సిసి కెమెరాలు అమర్చుతామని మంగళగిరి పట్టణ సిఐ బి.అంకమ్మరావు తెలి పారు. సంక్రాంతి సందర్భంగా ఎవ రైనా ఊళ్లకు వెళ్లే నేపథ్యంలో చోరీలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్ర త్తలను సూచించారు. సాం కేతిక పరి జ్ఞానం ద్వారా నేరాల అదుపు మరింత సులభతరం అవుతుందని తెలిపారు. ఇటీవల కాజలో ఎల్‌హెచ్ ఎంఎస్ సదుపాయంతో దుండగుడిని పట్టు కొని చోరీని చేధించటం జరి గిందని తెలిపారు. ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ ను తమ సెల్ ఫోన్లలో ఇన్ స్టాల్ చేసుకుని పోలీసులకు సమాచారం ఇస్తే నిఘా పెడతా మన్నారు. ఇళ్లల్లోని నగదు, బం గారు ఆభర ణాలను బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని చెప్పారు. సంక్రాంతిని పండగను పురస్క రించుకుని ఎవరైనా పేకాట, కోడి పం దేలు నిర్వ హించడం, అక్రమ మద్యం విక్ర యిం చడం వంటివి చేస్తే ఎంతటి వారి నైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని, కఠి న చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు.

మద్యం అమ్ముతున్న ముగ్గురు అరెస్టు



ప్రజాశక్తి - మంగళగిరి

అక్రమ తెలంగాణ మద్యంను అమ్ముతున్న ముగ్గురిని గురువారం అర్ధరాత్రి అరెస్టు చేసినట్లు ఎస్ఐ మహేంద్ర తెలిపారు. మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి లోని మిద్దె సెం టర్ వద్ద గల గణేష్ జ్యూస్ పాయింట్‌లో ఈ మద్యం విక్ర యిస్తున్న షాపు యజమానులు ఎల్లయ్య, గంగాధర్, శ్రీని వాస్‌ను అరెస్టు చేసి, వారి వద్ద నుండి 20 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నా మన్నారు. ఈ ముగ్గురిని పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తర లించి, కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

పబ్లిక్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ) రి.నెం. ABC-CS/006/2015,
H.O. ABCCS, Endowments Commissionersate Campus, Gollapudi, Vijayawada, Krishna (D), A.P - 521 225, Ph : 0866-6650307
B.O : ABCCS, ABCCS, C/o yadavalli Vari Satram, Beside Modern Theatre, Kothapeta, Guntur, Guntur (D), A.P-522201 Ph : 0863-2958557

ఈ ప్రకటనలోని వారి తాలూకా ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తి పై సొసైటీ నందు తనఖా పెట్టి, సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు తనఖాపై సొసైటీవారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజుల లోపుగా లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరములను రిజిష్టరు పోస్టు విత్ ఎక్నాలెడ్జిమెంట్ ద్వారా బ్యాంకుకు తెలియపర్చవలసినదిగా కోరుతున్నాము.

వ.నెం.	పేరు	స్థిరాస్తి వివరములు
1.	Mrs :- Annaluru Sudharani, W/o :- Annaluru Somasekhar Rao GL.No.:- 59191 Mobile No : 9989327085	An extent of 20 Square yards (884 sqft) out of Total 661 Square yards of site Block No.8 T.S. No:403,405,404, Assessment No:1021045388, Situated at D.No:6-8-30 flat No-TB Third Floor Ramaraju Towers Apartment Revenue Ward No.-3, 8/2 Arundalpet Guntur (Guntur District), A.P-522601. Value : Rs.28.45 Lacs

Guntur
Dt. 13/01/2023

Sd/- DVS PAVAN KUMAR
Branch Manager

దావా సమను

మహారాజశ్రీ గౌ॥సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.56/2021

బిట్వీన్:
పోకా శ్రీనివాసరావు ...వాది
మరియు
యడ్లపల్లి విజయశేఖర్ బాబు ...ప్రతివాది
టు,
యడ్లపల్లి విజయశేఖర్ బాబు తండ్రి శేషయ్య,
రియల్ఎస్టేట్ బిజినెస్, నివాసం డోర్.నెం.
11-5-15/4, రఘురాంనగర్, సత్తెనపల్లి టౌన్,
లోగడ గుంటూరు జిల్లా, ప్రసుత్తం పల్నాడు జిల్లా.

పై నెంబరు దావాలోని వాది, ప్రతివాది అయిన నీపై ప్రామిసరీ నోట్లను బట్టి దావా దాఖలు చేసి యుండగా మీకు కోర్టు, పోస్టు ద్వారా అనేకసార్లు దావాసమన్లు మీ నివాస స్థలమైన అడ్రస్‌కు పంపినా దావాసమన్లు తీసుకోకుండా ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పి పంపుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ జేయుటకు పైకోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందుపై ఆక్షేపణలున్న యెడల ది.27-02-2023న ఉ.10.30ని॥లకు ఖుద్దునగాని వకీలు ద్వారా గాని పైకోర్టులో హాజరై మనవి చేసుకోవలసినది. లేనియెడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
ది.25-01-2023లోపు ఈ ప్రకటన చేయటమైనది)
వాయిదా: 27-02-2023
(ప్రతివాది అయిన మీరు హాజరు కావలసిన తేది)
సత్తెనపల్లి
తేది:13-01-2023

పి.పాములయ్య
వాది తరపు అడ్వకేటు, సత్తెనపల్లి

నోటీస్ అండర్ ఆర్డర్ 38 రూల్ 5 ఆఫ్ సి.పి.సి

మహారాజశ్రీ గౌ॥సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.ఎ.నెం. 594/2021 ఓ.యస్.56/2021

బిట్వీన్:
పోకా శ్రీనివాసరావు ...పిటీషనర్ - వాది
మరియు
యడ్లపల్లి విజయశేఖర్ బాబు
...రెస్పాండెంటు - ప్రతివాది
టు:
రెస్పాండెంటు :
యడ్లపల్లి విజయశేఖర్ బాబు తండ్రి శేషయ్య,
రియల్ఎస్టేట్ బిజినెస్, నివాసం డోర్.నెం.
11-5-15/4, రఘురాంనగర్, సత్తెనపల్లి టౌన్,
లోగడ గుంటూరు జిల్లా, ప్రసుత్తం పల్నాడు జిల్లా.

పై నెంబరు దావాలోని వాది -పిటీషనరు, రెస్పాండెంటు- ప్రతివాది అయిన నీపై దావా దాఖలు చేయుచూ, దావా పిటీషన్ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని జప్తు చేయమని కోరుచూ పిటీషన్‌ను దాఖలు చేసియుండగా సదరు పిటీషన్‌లో మీకు కోర్టు, పోస్టు ద్వారా అనేకసార్లు నోటీసులు మీ నివాస స్థలమైన అడ్రస్‌కు పంపినా నోటీసులు తీసుకోకుండా ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పి పంపుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయుటకు పైకోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందుపై ఆక్షేపణలున్న యెడల ది.27-02-2023న ఉ.10.30ని॥లకు ఖుద్దునగాని వకీలు ద్వారా గాని పైకోర్టులో హాజరై మనవి చేసుకోవలసినది. లేనియెడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము
ది.25-01-2023లోపు ఈ ప్రకటన చేయటమైనది)
వాయిదా: 27-02-2023
(రెస్పాండెంటు - ప్రతివాది అయిన మీరు హాజరు కావలసిన తేది)
సత్తెనపల్లి
తేది:13-01-2023

పి.పాములయ్య
వాది తరపు అడ్వకేటు సత్తెనపల్లి

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా నాక్లయింటు అయిన పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, సత్తెనపల్లి గ్రామ కాపురస్తులు తాడిబోయిన రామారావు, తండ్రి అర్జునరావు నుండి సమాచారం పొంది ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా,

నాక్లయింటు ఈ దిగువ షెడ్యూల్ దాఖాలా స్థిరాస్తిని తాడిబోయిన సుబ్బరావమ్మ, భర్త అర్జున రావు వలన ది.18-04-2019వ తేదిన దఖలు పొందినారనీన్నీ, సదరు ధఖలు దస్తావేజు సత్తెనపల్లి సబ్‌రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో దస్తావేజు నెం. 6048/2019గా రిజిస్ట్రార్ జరిగియున్నదనీన్నీ, రిజిస్ట్రార్ జరిగిన రోజునే సదరు పై తెలిపిన తాడిబోయిన సుబ్బరావమ్మ అదే రోజున స్వాధీన పరిచినారనీన్నీ, అప్పటి నుండి ఈ దిగువ షెడ్యూల్ స్థిరాస్తి నాక్లయింట్స్ స్వాధీన, ఆధీనంలో ఉండియున్నదనీన్నీ, రిజిస్ట్రార్ జరిగిన రోజునే తాడిబోయిన లింకు దస్తావేజు అయిన 1284/1985 మరియు 2640/1947ను కూడా నాక్లయింటుకు అందచేసిన్నారనీన్నీ, అనంతరం నాక్లయింటు మొక్క కుటుంబ అవసరాల కోసం ఈ దిగువ షెడ్యూల్ స్థిరాస్తిని అమ్ముకోవాలని పై తెలిపిన దస్తావేజులు తీసుకొని నాక్లయింట ది.05-01|2023వ తేదిన గండ్లూరు నుండి సత్తెనపల్లి రాగా జిరాక్స్ తీసుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన వివరాలు కానుక్కొని తిరిగి గండ్లూరు వెళ్ళతుండగా పైతెలిపిన లింకు దస్తావేజు నెంబర్ 1284/985 మరియు 2640/1947లు పోయినవనీన్నీ, పోయిన దస్తావేజు గురించి ఎంత వెతికిననూ కనబడలేదనీన్నీ, అనంతరం నాక్లయింటు సత్తెనపల్లి రూరల్ పోలీసు వారికి ఫిర్యాదు కూడా చేసియున్నారానీన్నీ, సదరు పై తెలిపిన దస్తావేజులను అడ్డుపెట్టుకొని ఎవరైన ఏమైన అక్రమ లావాదేవీలు జరిపిన మెడల అటువంటి అక్రమ లావాదేవిలు నాక్లయింటును బైండు చేయజాలవనీన్నీ ఇందు మూలంగా తెలియపరచడమైనది.

సత్తెనపల్లి,
తేది:12-01-2023.

నల్లిబోయిన అంజనేయులు,
న్యాయవాది సత్తెనపల్లి.

షెడ్యూల్ ఆస్థి

పల్నాడు జిల్లా-నరసరావుపేట రి.డి.-సత్తెనపల్లి సబ్.డి.యిలాకా-సత్తెనపల్లి మండలం-సత్తెనపల్లి మున్సిపల్ ఏరియాలోని-సత్తెనపల్లి గ్రామ డి.నెం.224 - రి-సర్వే నెంబర్ 224-2లో రులో య.22-67 సెంట్ల మింజుమలె-2వ వార్డు-సమీప డోర్ నెంబర్ 1-4-15ఎ-క్రయాస్థికి హద్దులు:తూర్పు: శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి గుడి హద్దు అ 49-5లు, దక్షిణం: తాడిబోయిన నాగేశ్వరరావు స్థలం హద్దు అ 49-5లు,, పడమర: యంబాడి సాంబశివరావు స్థలం హద్దు అ 49-5లు, ఉత్తరం: మున్సిపల్ బజారు హద్దు అ 51లు, ఈ నాలుగు హద్దుల మధ్య చ॥గ॥194 లున్నూ లేక 162.96 చ.మీలు గల ఖాళీ స్థలము.

నల్లిబోయిన అంజనేయులు,
న్యాయవాది, సత్తెనపల్లి.

4500 ఇళ్లు కేటాయిస్తే పూర్తయినవి వందే!

- పునాది వరకూ సరిపోతున్న ప్రభుత్వ సాయం
- బిల్లుల మంజూరులోనూ జాప్యం - అప్పుల పాలవుతున్న లబ్ధిదార్లు - లే అవుట్లలో మౌలిక వసతులు శూన్యం
- సిపిఎం బృందం ఎదుట లబ్ధిదార్ల ఆవేదన

ప్రజాశక్తి - చిలకలూరిపేట

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం పేదలకు అసాధ్యంగా మారిందని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ అన్నారు. పసుమర్తిలోని లే అవుట్‌ను సిపిఎం బృందం శుక్రవారం పరిశీలించింది. స్థానికంగా ఉన్న లబ్ధిదార్లతో మాట్లాడి పలు వివరాలు సేకరించింది. అనంతరం రాధాకృష్ణ మాట్లాడుతూ లే అవుట్‌లో 4500 ఇళ్లు కేటాయించగా 100 మాత్రమే పూర్తయ్యాయని, రెండు నెలల్లో పూర్తవ్వాల్సిన నిర్మాణాలు చాలా వరకు పునాది దశలోనే నిలిచిపోయాయని చెప్పారు. బిల్లులు సకాలంలో మంజూరవడం లేదని, ట్రాక్టరు ఇసుకు రూ.5 వేలకు కొనాల్సి వస్తోందని అన్నారు. ఇళ్లు నిర్మించుకోకుంటే స్థలాన్ని రద్దు చేస్తామనే ప్రకటనల వల్ల చాలామంది పనులు ప్రారంభించారని, అయితే ప్రభుత్వం ఇచ్చే సాయం చాలక, వారి వద్ద డబ్బు లేక పనులను మధ్యలోనే ఆపేస్తుండడంతో ఆయా ప్రాంతాల్లో పిచ్చిమొక్కలు పెరిగి దర్శనమిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే రూ.1.8 లక్షలు ఏమాత్రమూ సరిపోదని, పటిష్ట నిర్మాణానికి రూ.6-7 లక్షలవుతుందని లబ్ధిదార్లే అంటున్నారని చెప్పారు. కొంతమది నిర్మాణ ఏజెన్సీ దార్లు లబ్ధిదార్ల వద్ద రూ.35 వేలు, ప్రభుత్వం ఇచ్చే రూ.1.8 లక్షలు మొత్తం కలిపి రూ.2.15 లక్షలతో పిల్లలర్లు లేకుండానే భూమి మట్టానికి బెల్టు పోసి నిర్మిస్తు న్నారని, వీటి పటిష్టత ప్రశ్నా ర్థకమేనని ఆందోళన వెలిబుచ్చారు. పైగా మెట్లు, బాత్ రూంలు లబ్ధిదార్లే నిర్మించుకో వాలంటు న్నారని, వీటికి మరో రూ.2 లక్షలవుతుందని అన్నారు. కొందరి ఇళ్లు పూర్తయినా స్థానికంగా మౌలిక సదుపాయాలు కల్పించని దృష్ట్యా ఇళ్లకు తాళాలేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని, ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.





అమరావతిలో సమస్యలు చెబుతున్న లబ్ధిదార్లు

సిపిఎం పట్టణ కార్యదర్శి పి.వెంక టేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ఇల్లంటే జైలు గదుల మాదిరి ఇరుగ్గా ఉందని, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇవ్వాలని కోరారు. లే అవుట్లలో మౌలిక వసతులు సత్వరమే కల్పించాలన్నారు. పార్కులు, కమ్యూనిటీ హాల్స్, విద్యా, వైద్య సదుపాయాల కోసం వదిలిన స్థలాల్లో వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలని కోరారు. పరిశీలనలో నాయకులు విల్సన్, కె.రోశయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

మండల కేంద్రమైన అమరావతిలోని లే అవుట్‌ను సిపిఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు, నాయకులు సయ్యద్ మొహిద్దీన్‌వలి పరిశీలించారు. నిర్మాణ సామగ్రి ధర పెరిగిందని, ఇతర ఖర్చులూ పెరగడంతో ప్రభుత్వం ఇచ్చే సాయంతో ఇంటి నిర్మాణం సాధ్యమవదని నాయకుల ఎదుట లబ్ధిదార్లు ఆవేదన వెలిబుచ్చారు. నీరు అందుబాటులో లేదని, నాలుగు కిలో మీటర్ల నుండి తెచ్చుకోవాల్సి వస్తోందని, అందుకే ఇళ్ల నిర్మాణం చేపట్టలేకపో తున్నామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే మొత్తం పునాదికే పరిపోతుందని, ఆ తర్వాత రూ.3.5 లక్షల వరకు అవుతోం దని ఇంటి నిర్మాణం పూర్తి చేసిన వారు తెలిపారు. అప్పులు చేసి ఇల్లు పూర్తి చేశా మని, వాటికి వడ్డీలు కట్టలేక నానా అవస్థ పడుతున్నామని వాపోయారు. అనంతరం సూరిబాబు మాట్లాడుతూ లే అవుట్లలో సరైన వసతుల్లేక గృహ ప్రవేశాలు చేయడం లేదని అన్నారు. కొందరికి బిల్లులు జాప్యం అవుతు న్నాయని, మరోవైపు ఊరికి 4 కిలో మీటర్ల దూరంలో స్థలాలివ్వడం వల్ల రాకపోకలకు లబ్ధిదార్లు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యలన్నింటి నేపథ్యంలో మొదటి విడతలో మంజూరైన ఇళ్లలో ఇప్పటికే 8 నిర్మాణాలకే శ్లాబులు వేశారని, 17 ఇళ్లు పునాది దశలోనే ఉన్నాయని చెప్పారు.



పోటీలను ప్రారంభిస్తున్న సతీష్ సావిత్రి సారెల్ల

రాష్ట్రస్థాయి గ్రామీణ క్రికెట్ టోర్నీ ప్రారంభం

ప్రజాశక్తి - నూజెండ్ల : మండలంలోని కొత్త జడ్డవారిపాలెంలో పార్డ్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి గ్రామీణ క్రికెట్ పోటీలను రాష్ట్ర ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ సతీష్ సావిత్రి సారెల్లా శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచడానికి, ప్రతిభా పాటవాలను వెలికి తీయడానికి ఇలాంటి పోటీలు దోహదపడతాయని చెప్పారు. టోర్నీలో మొత్తం 32 జట్లు పాల్గొనగా తొలిరోజు కొత్త చెరుకుంపాలెం- లింగమక్కపల్లి తలపడగా లింగంపల్లి జట్టు విజయం సాధించింది. ఎన్‌ఎస్‌పి అగ్రహారం జట్టుపై నాగిరెడ్డిపల్లి, కొత్త చెరుకుంపాలెం బి జట్టుపై వేముల జట్లు విజయం సాధించాయి. కార్యక్రమంలో పార్డ్ అధ్యక్షులు డాక్టర్ పార వెంకట లక్ష్మయ్య, గురపనాయుడుపాలెం సొసైటీ చైర్మన్ పి.వెంకటేశ్వర్లు, సర్పంచ్ జి.పున్నారావు, ఎం.సుజాత సుబ్బారావు, టి.కోటేశ్వరరావు, పి.శేషయ్య, పి.ఆదినారాయణ, జి.శ్రీనివాసరావు, ఎ.సత్యనారాయణ పాల్గొన్నారు.

11న మెగా జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - వినుకొండ : స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ఫిబ్రవరి 11న మెగా జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహిస్తామని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ న్యాయమూర్తి ఎ.తౌషిద్ హుస్సేన్ శుక్రవారం తెలిపారు. రాజీ పడదగిన సివిల్ వివాదాలు, క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మనోవర్తి వివాదాలు, బ్యాంకు వివాదాలు, ఫ్రీ లిటిగేషన్ వివాదాలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు ఉపయోగించుకుని సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు. రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని అనుకునేవారు నేరుగా వినుకొండలోని మండల న్యాయ సేవాధికార సంస్థ, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనం వద్ద సంప్రదించవచ్చున్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి - వినుకొండ : అభివృద్ధి పనులపై పట్టణంలోని ఓబయ్య కాలనీ సచివాలయం వద్ద శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ అంశాలపై సిబ్బందితో కౌన్సిలర్లు షకీల, మార్కెట్ నన్నేసా ఎంఎస్‌కే.బాష చర్చించారు. పట్టణంలోని 32 వార్డుల్లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, సిసి రోడ్లు, డ్రెయినేజీ కాల్వలు నిర్మిస్తున్నామని చెప్పారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో నాయకులు నాసర అహ్మద్, దరియా పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - వినుకొండ : స్థానిక సంజీవ గాంధీ నగర్ అంగన్వాడీ కేంద్రం వద్ద శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగాక కౌన్సిలర్ షకీలా, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చిన్నారులపై భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు. కౌన్సిలర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు స్థాయిలోనే పిల్లల భవిష్యత్తు నిర్మించబడుతుందని, వారిని జాగ్రత్తగా తీర్చిదిద్దాలని అన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ

జీవో 1 రద్దు కోసం ఐక్య ఉద్యమం

అఖిల పక్ష పార్టీలు, సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశంలో నాయకులు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

రాష్ట్ర ప్రభుత్వ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని అఖిలపక్ష రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు అన్నారు. జీవో 1కు వ్యతిరేకంగా స్థానిక సిపిఐ కార్యాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, అఖిలక్ష రాజకీయ, ప్రజాసంఘాల కన్వీనర్ ఎం.రాధాకృష్ణ అధ్యక్షత వహించగా పలువురు నాయకులు మాట్లాడారు. ప్రభుత్వం ఇటీవల తెచ్చిన చీకటి జీవోను రద్దు చేసే వరకూ ఉద్యమిస్తామన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాసేలా, సమస్యలపై ఉద్యమించకుండా ప్రజల్ని అణచివేసేలా జీవో ఉందన్నారు. ఇటీవల పలు సందర్భాల్లో ప్రజా ఉద్యమాలు ప్రభుత్వానికి కంటగింపుగా మారాయని అన్నారు. ఈ నేపథ్యంలో నిర్బంధాలకు వ్యతిరేకంగా ఉద్యమించడంతోపాటు నియోజకవర్గంలోని సమస్యలపైనా అన్ని పక్షాలూ కలిసి పోరాడాలని అన్నారు. సమావేశంలో వివిధ పార్టీలు, సంఘాల నాయకులు ఎన్.రామసుబ్బాయమ్మ, టి.బాబురావు, సుభాని, ఐ.జగదీష్, షేక్ జరినాసుల్తానా, వై.రాధాకృష్ణ, పి.వెంకటే శ్వర్లు, పి.బాలాజీ, టి.రాజా రమేష్, ఆర్.సుబ్రమణ్యం, ఎం.ప్రసాద్, షేక్ గౌస్, వి.రత్తయ్య, షేక్ అల్లాబక్షు పాల్గొన్నారు.

'జీవో పై కోర్టు స్టే హర్షణీయం'

ప్రజాశక్తి - మాచర్ల

జీవో 1 పై హైకోర్టు స్టే విధించడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ వై.రామచంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. స్వతంత్ర భారతదేశంలో ఏ ప్రభుత్వమూ తీసుకురాని చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం తేవడం సిగ్గుచేటన్నారు. ప్రతి పక్షాల గొంతు నొక్కేందుకు ఇలాంటి నల్ల చట్టాలను తేవడం సరైంది కాదని, ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడాలని, జీవోను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంక్రాంతి వంటి పెద్ద పండగలకు గత ప్రభుత్వాలు నిత్యావసరాలు పంపిణీ చేసేవని, వాటికి జగన్ ప్రభుత్వం తిలోదకాలిచ్చిందని విమర్శించారు. సమా వేశంలో ఆర్.ప్రతాప్‌బాబు, పుల్లారెడ్డి, జివి.సత్యనారాయణ పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలతో సంబరాలను ప్రారంభిస్తున్న కలెక్టర్ ఎల్.శివశంకర్

వైభవంగా ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో సంక్రాంతి సంబరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని డిఎస్‌ఎ స్టేడియంలో వేడుకలను ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించగా వీటిని చూసేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. జబర్దస్త్ టీం బుల్లెట్ భాస్కర్, జీవన్, శాంతి స్వరూప్, నాటీ నరేష్, జితేందర్, కేపే పాల్ రాము, యాంకర్ దివ్య, జిఎంఆర్, విజయ్ ప్రదర్శనలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. వేడుకల నేపథ్యంలో స్టేడి యంను విద్యుత్ లైట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రదర్శ నలను కలెక్టర్, ఎమ్మెల్యే సైతం వీక్షించి అభినందనలు తెలిపారు.



ప్రదర్శనలకు వచ్చిన జబర్దస్త్ బృందం


మంగళగిరి మండలం చినకాకానిలో పరిశీలిస్తున్న ఈమని అప్పారావు


పెదరావూరు జగనన్న కాలనీ పరిశీలిసున్న భావన్నారాయణ తదితరులు


గండాలయ పేటలో మాట్లాడుతున్న చెంగయ్య తదితరులు

జగనన్న కాలనీలను పరిశీలించిన సిపిఎం బృందం

పెదరావూరులో పల్లపు ప్రాంతంలో స్థలాలు : మెరకలకే లక్షల ఖర్చంటున్న పేదలు
కోర్టు కేసులతో సంబంధం లేకుండా ఇళ్ల పట్టాలివ్వాలి : చినకాకాని గ్రామస్తులు
గండాలయ్యపేట వాసులకు ఇళ్ల పట్టాలివ్వాలని స్థానికుల డిమాండ్

ప్రజాశక్తి-తెనాలి : రూరల్ గ్రామం పెదరావూరులో జగనన్న కాలనీ లేఔట్‌ను సిపిఎం ప్రతినిధి బృందం పరిశీలించింది. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.భవన్నారాయణ నేతృత్వంలో నాయకులు కాలనీలో గృహ నిర్మాణం జరుగుతున్న తీరు, అక్కడి వసతులు, పనుల్లో జాప్యం, లబ్దిదారుల ఇబ్బందులు తెలుసుకున్నారు. ఈసందర్భంగా భావన్నారాయణ మాట్లాడుతూ జగనన్న కాలనీల పేరిట కేటాయించిన స్థలాలు పల్లపు ప్రాంతాలుగా ఉన్నాయన్నారు. వాటికి మెరకలకే దాదాపు రూ.లక్ష ఖర్చు అవుతుందన్నారు. అలాగే దాదాపు 20 వేల మందికి ప్రభుత్వం గృహ వసతి కల్పించేటపుడు దేవాలయం, పాఠశాల, స్మశానం, కమ్యూనిటీ హాలు వంటి వాటికి స్థలం చూపకపోవటం భాధారకమన్నారు. లబ్దిదారులకు అందించే సాయం కనీసం రూ.5లక్షల చొప్పున చెల్లించాలన్నారు. సీనియర్ నాయకులు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ తెనాలి డివిజన్‌లో అనేక ప్రాంతాల్లో గత 30 ఏళ్లుగా ప్రభుత్వం కేటాయించిన నివేశన స్థలాలు పల్లపు ప్రాంతాలు కావటంతో, మెరకలు తోసుకునే శక్తి లేక నిరుపయోగంగా ఉన్నాయన్నారు. అదే తప్పుదం మళ్ళీ ప్రభుత్వం చేస్తోందని, కనీసం ప్రభుత్వ సాయమైనా పెంచాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ హుస్సేన్‌వలి, కె.రవికుమార్, ఎం.యల్లమందయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ :మండలంలోని చిన్న కాకాని గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు అనేక సమస్యలను సిపిఎం బృందం దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా రెండు సంవత్సరాల క్రితం ఇళ్ల స్థలాలు లేని వారికి పట్టాలిచ్చారని ఇంతవరకు వారికి భూమి ఎక్కడ ఉందో చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మాకు ఇచ్చిన ఇళ్ల స్థలాల మంజూరు హామీ పత్రంలో కోర్టు కేసులు పరిష్కారం అయిన తర్వాత ఇస్తామని పేర్కొన్నారని, కోర్టు కేసులు ఎప్పుడు పరిష్కారం అవుతాయో అర్థం కావడం లేదని అందువల్ల కోర్టు కేసులతో సంబంధం లేకుండా మాకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వారు కోరారు. అలాగే గ్రామపంచాయతీలో వాటర్ ట్యాంక్‌లో పనిచేస్తున్న కార్మికులు ఇరవై ఒక్క నెలలుగా జీతాలు లేక నానా అవస్థలు పడుతున్నామని తెలిపారు. అనేకమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన అధికారులు పట్టి పట్టినట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. గ్రామంలో డ్రైనేజ్ సమస్య ఉందని దాన్ని కూడా పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా భావిస్తున్న జగనన్న కాలనీలను చిన్న కాకాని గ్రామంలో పేదలకు ఇవ్వకపోవడం, ఇళ్ల స్థలాలు ఇస్తామని ఇచ్చిన హామీ పత్రంలో కూడా ఎక్కడ భూమి ఉందో ఎన్ని సెంట్లు భూమి ఇచ్చారో తెలపకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కోర్టు కేసులతో పని లేకుండా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నెలలు తరబడి జీతాలు ఇవ్వకపోతే ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు. ఇప్పటికైనా వాటర్ ట్యాంక్‌లో పనిచేస్తున్న కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని లేనిచో మున్సిపల్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం చినకాకాని గ్రామ కార్యదర్శి గండికోట బాబు వరప్రసాద్, రెండవ శాఖ కార్యదర్శి కాజా శివ శంకర్రావు, కుక్కమల్ల అనీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి : అనేక సంవత్సరాలుగా పట్నంలోని మూడో వార్డు గండాలయ్య పేటలో నివాసముంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సిపిఎం ఆధ్వర్యంలో 2, 3,4,5 వార్డుల్లో సిపిఎం బందం సర్వే నిర్వహించింది. దశాబ్దాలు తరబడి 234 సర్వే నెంబర్లు ఇల్లు వేసుకుని నివాసముంటున్న పేదలకు ఇల్లు పట్టాలు ఇవ్వడం లేదని సర్వే బందానికి ఆ ప్రాంత ప్రజలు వివరించారు. అదేవిధంగా దేవదాయ శాఖ అధికారులు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేస్తున్నట్లుగా తెలిపారు. ఎన్నికల ముందు ఇళ్లపట్టాలు ఇస్తామన్న ఎమ్మెల్యే ఇంతవరకూ హామీ నెరవేర్చలేదన్నారు. మూడో వార్డులో 33 పెన్షన్లు, 50 రేషన్ కార్డులు రద్దయినట్లుగా తెలిపారు. కొత్తగా వివాహమైన వాళ్ళకి రెండు సంవత్సరా లుగా రేషన్ కార్డు ఇవ్వడం లేదని వాపోయారు. సర్వేలో సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, పట్టణ నాయకులు ఎస్ వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్ కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

మలి దశలోనైనా 'ఆసరా' ఇవ్వరా..!

ప్రజాశక్తి-తాడేపల్లి

ఈ ఫొటోలో కనిపిస్తున్న 68 ఏళ్ల దుగ్గిపోగు విక్టోరియమ్మ అనే వృద్ధురాలు సామాజిక పింఛన్ కోసం అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తోంది. కొత్త సంవత్సరమైన తనకు పింఛన్ వస్తుందే మోనన్న గంపెడాశతో ఎదురు చూసిన ఆమెకు నిరాశే ఎదురైంది. ఇప్పటికీ అనేకసార్లు సామాజిక పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నా, అధికారులు పింఛన్ మంజూరు చేయడం లేదని వాపోతోంది. అదేమని అడిగితే, 'నీ ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింక్ కాలేదు' అని అధికారులు చెబుతున్నారని తెలిపింది. అసలు తనకు ఫోనే లేదని.. ఈ వయసులో ఫోన్ వాడే సామర్థ్యం,శక్తియుక్తులు తనకు లేవని తెలిసింది. అధికారులు వాస్తవ పరిస్థితిని గుర్తించి తనకు పింఛన్ మంజూరు చేయాలని వేడుకుంటోంది. అధికారులు క్షేత్ర స్థాయిలో గుర్తించి దళితురాలైన విక్టోరియమ్మకు సామాజిక పింఛన్ వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు కోరారు.


దుగ్గిపోగు విక్టోరియమ్మ

గుంటూరులో టిడ్కో గృహాలు పరిశీలన

ప్రజాశక్తి - గుంటూరు

గత ప్రభుత్వం టిడ్కో గృహాల పనిని 90 శాతం పూర్తి చేస్తే ఈ ప్రభుత్వం నాలుగేళ్లు గడిచినా 10 శాతం పనులు పూర్తి చేయలేకపోవడం దుర్మార్గమని సిపిఎం నగర కార్యదర్శి కె.నళినికాంత్ విమర్శించారు. గుంటూరు నగరం అడవితక్కెళ్ళపాడు లోని టిడ్కో గృహాలను సిపిఎం గుంటూరు నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పరిశీలించారు ఈ సందర్భంగా నళినీకాంత్ మాట్లాడుతూ టిడ్కో గృహాలు కోసం పేదలు అప్పుచేసి రూ. లక్ష డిపాజిట్లుగా చెల్లించి నాలుగు సంవత్సరాలైన ఇళ్లను పూర్తి చేసి కేటాయించకపోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికై రుణాలు పొంది సకాలంలో పూర్తి చేయకపోవడం వల్ల బ్యాంకుకి ఈఎంఐలు కట్టాలేక, మరోపక్క ఇంటి అద్దె భారమై గోడ దెబ్బ చెంప దెబ్బ లాగా పేదల దుస్థితి ఉన్నదని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం మరియు పర్యవేక్షణ లేకపోవడం వల్ల టిడ్కో గృహాలు సముదాయమంతా పిచ్చి మొక్కలతో అస్తవ్యస్తంగా ఉన్నదని, ఇంటి వస్తువులన్నీ పాడే పోతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తమ రాజకీయ స్వార్థం కోసం పేదలైన టిడ్కో గృహాల లబ్ధిదారులను అన్యాయం చేయవద్దని కోరారు. తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించి పనుల్ని పూర్తి చేసి పేదలకు కేటాయించాలని అన్నారు. లేని పక్షంలో లబ్ధిదారులతో పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు బి.ముత్యాలరావు, బి.లక్ష్మణరావు, షేక్ ఖాశిం షహీద్, నాయకులు షేక్ మస్తాన్‌వలి, కె.ఆంజనేయులు, ఎస్.పద్మనాభుడు, జి.లూథర్‌పాల్, ముస్తాక్, అశోక్ పాల్గొన్నారు.


అడవితక్కెళ్లపాడు వద్ద టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న నళినికాంత్ తదితరులు

సిపిఎం అభిమాని అనంత్ కన్నుమూత

అంతిమ యాత్రలో పలువురు నివాళి

ప్రజాశక్తి - తాడేపల్లి



సిపిఎం అభిమాని శంకరాపు అనంత్ (50) గురువారం రాత్రి విద్యుత్ షాక్‌తో కన్నుమూశారు. ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎడిటర్ ఎస్ వెంకట్రావు తమ్ముడు అయిన అనంత్ అంత్యక్రియలు శుక్రవారం కృష్ణానదిలో నిర్వహించారు. అనంత్ భౌతిక కాయానికి పలువురు నివాళులర్పించారు. సుందరయ్య నగర్ ఏర్పాటైన మొదట్లో ఈ ప్రాంతానికి వచ్చిన అనంత్ సిపిఎం, ప్రజాసంఘాల కార్యాక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారని, సుందరయ్య నగర్‌లో ఆటో యూనియన్ (సిఐటియు)లో ఏర్పాటులో, డివైఎఫ్ఐలో, సాంస్కృతిక కార్యాక్రమాల నిర్వహణలో పనిచేశారని నివాళులర్పించిన నాయకులు తెలిపారు. ఎలక్ట్రీయన్ అయిన అనంత్ ఓ ఇంట్లో విద్యుత్ సరఫరాలో లోపం ఏర్పడటంతో ఇంటి యజమాని పిలుపు మేరకు రిపేరు చేయడానికి వెళ్లాడు. ఈక్రమంలో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. అనంత్ మృతికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, బాలోత్సవాల రాష్ట్ర కన్వీనర్ పి. మురళీకృష్ణ, యూనియన్ నాయకులు జొన్నా శివశంకరరావు, రూరల్, పట్టణ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, బూరుగ వెంకటేశ్వర్లు, సుందరయ్య సాంస్కృతిక సేవా సమితి కన్వీనర్ గాదె సుబ్బారెడ్డి, నాయకులు కొట్టే కరుణాకరరావు, వేముల దుర్గారావు, ఎస్. ముత్యాలరావు, పి.రామచంద్రరావు, వై.బర్నబాస్, ఎస్కె బాషా,ఎల్.సత్యం, వి.రామారావు, కె. విజయలక్ష్మి, బేబి, నాగేశ్వరి, కె.విజయలక్ష్మి, ఎన్.నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చర్యల కోసం ఎస్ఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి - మంగళగిరి



నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజుల్లో కూడా తరగతులు నిర్వహిస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి మున్నా మాట్లాడుతూ మంగళగిరి పట్టణంలోని కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు తమ ఇష్టానుసారంగా నిబంధనలను అతిక్రమిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులను 12వ తేదీ నుండి ఈ నెల 18 వరకు ప్రకటించినప్పటికీ మంగళగిరిలోని విద్యాసంస్థలకు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సెలవులు తమకు వర్తించవు అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయన్నారు. నిబంధనలు పాటించని కార్పొరేట్ విద్యాసంస్థలైన శ్రీ చైతన్య, నారాయణ, రవీంద్ర భారతి మరియు ప్రైవేట్ విద్యాసంస్థలైన ఫణీంద్ర, అరవింద, ఎస్ ఎస్ టాలెంట్, కేరళ, న్యూ కెనడి వంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.



క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి నియోజ కవర్గ స్థాయిలో మంగళగిరి తెలుగు యువత ఆధ్వర్యంలో 11 రోజులపాటు జరిగే మంగళగిరి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు శుక్రవారం మంగళగిరి పట్టణంలోని సి కె క్రీడా ప్రాంగణంలో ప్రారంభమయ్యాయి. పోటీలను టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య ప్రారంభించారు. 48 టీములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పి శ్రీనివాసరావు, దామర్ల రాజు, టి జానకి దేవి, షేక్ రియాజ్, గోశాల రాఘవ, భోగి వినోద్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో ప్రొఫెసర్ వరప్రసాద్, పులుగు దీపక్

కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన

ఉచిత కోచింగ్ క్యాంప్‌ను సందర్శించిన ప్రొఫెసర్ మురళి వరప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరు

గణిత అధ్యాపకులు పులుగు దీపక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత జెఇఇ, నీట్ కోచింగ్ క్యాంప్‌ను డిఆర్‌డిఒ మాజీ సైంటిస్ట్ ప్రొఫెసర్ అందె మురళి వరప్రసాద్ శుక్రవారం సందర్శించి విద్యార్థులకు సైన్స్ అండ్ టెక్నాలజీలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. అదే విధంగా దీపక్ మాస్టర్ విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వటం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులకు కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు దీపక్ మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువును సమాజానికి అవసరమైన విధంగా చదివితే భవిష్యత్‌లో వారి చదువుకు న్యాయం చేసిన వారవుతారని అన్నారు.

జరిమానాలు సరే.. నిషేధం మాటేమిటి?

- నరసరావుపేటలో యథేచ్ఛగా నిషేధిత పాలిథిన్ వినియోగం
- అపరాధ రుసుంపై కాకుండా నిషేధానికి ప్రాధాన్య మివ్వాలి
- విక్రేతలపై దృష్టిసారించని అధికారులు

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పురపాలక సంఘం పరిధిలో ప్లాస్టిక్ సంచుల వినియోగంపై విధించిన నిషేధం కాగితాలకే పరిమితమైంది. పాలిథిన్ సంచుల విక్రేతలపై, వినియోగదారులపై అధికారులు దృష్టిసారించకపోవడంతో వీటిని అత్యధిక వినియోగిస్తున్నారు. మాంసం దుకాణాలలో, ఆలయాలు, ప్రార్థన మందిరాల వద్ద తప్ప, బండ్లపై వ్యాపారాలు చేసేవారు వీటిని వినియోగిస్తున్నారు. చిరు వ్యాపారులు హోటళ్లలో ఆకులకు బదులు నిషేధిత పాలిథిన్ పేపర్ల వినియోగం విరివిగా ఉంది. చిరు వ్యాపారులకు బెంగళూరు,హైదరాబాద్, చెన్నై వంటి నగరాల నుంచి పాలిథిన్ సంచులు నేరుగా కొనుగోలు చేసుకునే అవకాశం లేదు. పట్టణానికి చెందిన బడా వ్యాపారులు వీటిని భారీ స్థాయిలో ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసి, స్థానిక చిరు వ్యాపారులకు విక్రయిస్తుంటారు. ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని తగ్గించడానికి పురపాలక సంఘం అధికారులు కొన్ని నెలల కిందట కట్టుదిట్టమైన చర్యలను ప్రారంభించారు. దుకాణాలలో దాడులు నిర్వహించి కవర్లు ధ్వంసం చేసి కేసులు నమోదు చేశారు. ప్లాస్టిక్ కవర్లపై నిషేధానికి ప్రాధాన్య మివ్వకుండా, అపరాధ రుసుం విధించడం పైనే దృష్టి పెట్టడం విమర్శలకు దారి తీస్తోంది.

పెరుగుతున్న వినియోగం..

పట్టణంలోని 34 వార్డులలో సుమారు రోజుకు 40 నుండి 50 టన్నుల వరకు వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. వీటిలో పది శాతానికి పైగా ప్లాస్టిక్ సంచులు ఉండటం గమనార్హం. అరకొరగా ఉన్న పారిశుధ్య సిబ్బందితో టన్నులు కొద్ది పేరుకు పోతున్న వ్యర్థాలను తొలగించడం సాధ్య పడటం లేదు. రోజురోజుకీ ప్లాస్టిక్ సంచుల వినియోగం పెరిగిపోతుండంతో ఎక్కడ బడితే అక్కడ కుప్పలుగా కుప్పలుగా ప్లాస్టిక్ వ్యర్థాలు ఉంటున్నాయి.

అంతేకాకుండా, మురుగు కాల్వల్లో పాలిథిన్ సంచులను పడేస్తుండటంతో మురుగు నీటి పారుదల కు ఆటంకం కలుగుతోంది. మురుగు నీరు ముందుకు వెళ్లడానికి వీలు లేక దోమలు వృద్ధి చెందేందుకు కారణమవుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిషేధిత ప్లాస్టి క్‌ను వినియోగించకుండా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ప్లాస్టిక్ సంచుల వినియోగానికి బదులు పేపరు, వస్త్రం సంచులను దుకాణాల్లో అందుబాటులో తీసుకురావాలి.





దాడులు కొనసాగిస్తాం..

నిషేధిత ప్లాస్టిక్‌ను వినియోగించకుండా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర తెలిపారు. తంచుగా దుకాణాల్లో దాడులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రక్రియను ప్రతి రోజు నిర్వహించేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తామని, నిబంధనలు పాటించిన వారిపై అపరాధ రుసుం విధించడంతో, పాటు దుకాణాల లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ విషయమై చిరు వ్యాపారులు కూడా పురపాలక సంఘం సిబ్బందికి సహకరించాలని కోరారు.



పైపులైన్ పనులు పూర్తయిన అనంతరం పరిశీలిస్తున్న కమిషనర్, చైర్మన్ తదితరులు

ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా

ప్రజాశక్తి - చిలకలూరిపేట

గత మూడు రోజులుగా జరుగుతున్న ఇంటర్ డైవర్షన్ కనెక్షన్ పనులు పూర్తి చేశామని శుక్రవారం నుంచి పూర్తి స్థాయిలో పట్టణ ప్రజలకు మంచి నీటి సరఫరా చేయడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి నీటి ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా చేశామని, పట్టణ ప్రజలు ఎలాంటి అపో హలకు గురి కావద్దన్నారు. మార్కెట్ యార్డు చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, 15వ ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు కోటానాయక్, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ గోవిందరావు, మున్సిపల్ డిఈ రమణ,ఏఈ శ్రీని వాసరావు పర్యవేక్షించారు. అనంతరం పట్టణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

పొలానికి నీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి-కారెంపూడి



గత రెండేళ్లుగా తన పొలానికి నీరు రానివ్వకుండా అడ్డు పడుతున్నారంటూ సోమవారం స్పం దనలో మండలంలోని మిరియాలకు చెందిన గాలయ్య ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్‌ను విచా రించాలని ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఈ విషయమై గ్రామంలో రైతులతో తహశీల్దార్ మాట్లాడారు. పంట కాలువ దగ్గర ఉండి ఆ పొలంలోకి నీరు వెళ్లేలా కాల్వను తీయించి సమస్యను పరిష్కరించినట్లు తహశీల్దార్ తెలిపారు.

చివరిదశకు సిసి రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి - రెంటచింతల

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో రూ.80 లక్షలతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణం పనులు కొన్నిచోట్ల పూర్తి కాగా, మరికొన్ని చోట్ల చివరి దశకు చేరాయని పంచాయతీరాజ్ ఏఈ పి. శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పసర్లపాడులో చేపట్టిన సీసీ రోడ్ల పనులు పూర్తయినట్లు చెప్పారు. రెంటాలలో రెండు సిసి రోడ్లు, గోలి లో ఒక సిసి రోడ్డు, పసర్లపాడులో రెండు సిసి రోడ్ల పనులు శుక్రవారంతో పూర్తయ్యాయన్నారు. మరో మూడు పనులు చివరి దశలో ఉన్నాయని, బిల్లులు చెల్లింపులో జాప్యం లేదని ఏఈ వివరించారు.



'నిరుద్యోగులను పట్టించుకోని ప్రభుత్వం'

ప్రజాశక్తి - పెదకూరపాడు

నిరుద్యోగులను వైసిపి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పెదకూరపాడు మండల తెలుగు మహిళ నేతలు విమర్శించారు. మండలంలోని చిన్నమక్కె నలో శుక్రవారం మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా నేతలు మాట్లాడుతూ జాబ్ కేలండర్ ప్రతి ఏడాది ఇస్తామంటూ ఇచ్చిన హామీ, నీటి మీద రాతగా మారిందని, వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపా లని అన్నారు. కార్యక్రమంలో ఎస్.కృష్ణకుమారి, షేక్ ముంతాజ్, ఎన్.ఈశ్వరి, కె.పద్మలత, వై.అరుణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - ముప్పాళ్ల

ఎరువులు, పురుగుమందులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయశాఖాధికారి ఏవో అరుణ అన్నారు. మండలంలోని నార్నెపాడులోని ఎరువుల దుకాణంలో తనిఖీ చేసిన ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎరువులు,పురుగుమందులు అధిక ధరకు విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణ లైసెన్సును రద్దు చేస్తామన్నారు. మండలంలో యూరియా కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మితే, రైతులు ద్వారా తమకు ఫిర్యాదు వస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆర్బీకేలలో ,సొసైటీలో ఎరువులు దొరుకుతున్నా యని తెలిపారు.



నార్నెపాడులో ఎరువుల దుకాణం తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారి అరుణ

మండలంలో కొందరు దుకాణాదారులు రైతుల ఆర్థిక పరిస్థితి అవ కాశంగా తీసుకుని అధిక ధరలకు ఎరువులను, పురుగుమందులను అమ్ముతున్నట్లు సమా చారం.ఇంత ధర ఏందనీ రైతులు ప్రశ్నిస్తే మా దగ్గర ఏమి ఎరువులు, మందులు లేవు అనీ నిర్మోహమాటంగా చెబుతున్నట్లు రైతులు తెలుపుతున్నారు. మం డలంలో వ్యవసాయ శాఖ అధికారులు ఎరువుల దుకాణాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని మండల రైతులు కోరుతున్నారు.

ప్రతీ గడపలో సంతోషమే లక్ష్యం

ప్రజాశక్తి-పెదకూరపాడు



ప్రతీ గడపలో సంతోషమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. మండలంలోని పొడపాడులో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వైసిపి నాయకులు క్రోసూర్ మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, పెదకూరపాడు ఎంపిపి బెల్లంకొండ మీరయ్య, సుభాని, జోజి పాల్గొన్నారు.

ముప్పాళ్లలో సంక్రాంతి శోభ

ప్రజాశక్తి - ముప్పాళ్ల



మండలంలోని గ్రామాల్లో సంక్రాంతి పండుగ శోభ మొదలైంది.మండలంలోని గ్రామాలు,పల్లెలు బంధువులు,స్నేహితులు లతో కళకళ లాడుతున్నాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గ్రామ పెద్దలు అన్నదాసు వెంకటస్వామి ఇంటి వద్ద కుటుంబాలు కలసి చేసుకోనే సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలు పెట్టి , బహుమతులు అందజేశారు.ప్రతి ఏటా సంక్రాంతి సంబరాలు జరుపుకుంటామనీ అదేవిధంగా సంక్రాంతి పోటీలు పెట్టి బహుమతులు అందజేస్తామని తెలిపారు.

రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది

మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్



వైసిపి ప్రభుత్వ పాలనలో అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాల కారణంగా రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని మాజీ ఎమ్మెల్యే వై వి ఆంజనేయులు ఘాటు వ్యాఖ్యలు చేశారు.మండలంలోని గర్నె పూడిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్య క్రమం శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైవి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రాన్ని దోచుకుంటున్న దుర్మార్గులను ఇంటికి సాగనంపాలని అన్నారు. ఆదర్శంగా ఉండాల్సిన మంత్రులే నిషేధిత లాటరీల పేరుతో కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని దుయ్యబట్టారు.

వైసిపి పాలనలో ప్రజలకు కష్టాలే : అరవిందబాబు

ప్రజాశక్తి-నరసరావుపేట

వైసిపి అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. స్థానిక 18 వార్డులోని అరండల్ పేటలో నిర్వ హించిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా సామాజిక పింఛన్లు, మద్యపాన నిషేధం , జీవో నెం 1 అంశాల గురించి ప్రస్తావిస్తూ వైసిపి ప్రభుత్వంపై విమర్శలు చేశారు.

ఎమ్మెల్యే శంకరరావుపై కొమ్మాలపాటి విమర్శలు

ప్రజాశక్తి-బెల్లంకొండ

అభివృద్ధిపై అవగాహన లేకుండా మాట్లాడితే ఆయన పరువు ఆయన తీసుకుంటారంటూ ఎమ్మెల్యే నంబూరు శంకరరావుపై మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శలు గుప్పించారు. మండల కేంద్రమైన బెల్లంకొండలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సందర్భంలో అభివృద్ధిపై చర్చించేందుకు 'నేను వస్తా.. మీరు ఎంతమందిని అయినా తీసుకుని రండి' అంటూ పదేపదే ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడటం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు.

18న మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - నూజెండ్ల

జనవరి 18 న నందమూరి తారక రామారావు 27 వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం, అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నట్లు నూజెండ్ల టిడిపి అధ్యక్షులు మురళీకృష్ణ యాదవ్ తెలిపారు. పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అధ్యక్షతన వినుకొండలోని గంగినేని ఫంక్షన్ హాల్ లో ఆయా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

రబీ పైర్లను పరిశీలించిన అధికార్లు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మొక్కజొన్న సాగును జిల్లా వనరుల కేంద్రం అధికారులు శుక్రవారం పరిశీలించారు. రూరల్ గ్రామాలైన తేలప్రోలు, నేలపాడు గ్రామాల్లో వారు పర్యటించారు. జొన్న, మొక్కజొన్న, మినుము, పెసర సాగు వివరాలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆత్మ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పి.రామాంజనేయులు రైతులతో మాట్లాడారు. జొన్న, మొక్కజొన్న సాగులో మెళుకువలను తెలిపారు. మొక్కజొన్న విత్తిన రెండు మూడు రోజుల్లో చేయాల్సిన పిచికారిని వివరించారు. అలాగే మాగాణి జొన్న సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ జి.ప్రవీణ, మండల వ్యవసాయాధికారి జి.ప్రేమ్‌సాగర్, రైతులు పాల్గొన్నారు.



తేలప్రోలులో రైతులతో మాట్లాడుతున్న అధికారులు

గ్రామాల్లో సంక్రాంతి సందడి

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

గ్రామాల్లో సంక్రాంతి సందడి ప్రారంభమైనది ఉద్యోగాల రీత్యా మహానగరాల్లో ఉంటున్న యువత తమ స్వగ్రామాలకు కారుల్లో రావడంతో ప్రతి గ్రామంలోనూ సందడి నెలకొన్నది ఈనే పద్యంలో శనివారం భోగి పండుగ సందర్భంగా వేకుజా ము నే భోగి మంటలు వేసేందుకు యువత సుగంధ ద్రవ్యాల కొమ్మలతో పాటు పెద్ద పెద్ద కలప మొద్దులనుకూడా సిద్ధం చేశారు వేకువ జా మునే మైకుల హోరులో భోగి మంటలు వేసి చుట్టూ యువతి యువకులు వేసే నత్యం చూపర్లను ఆకట్టుకుంటుంది.



ఎలీషాను సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

రైతుజన బాంధవుడు ఎన్‌టిఆర్

ప్రజాశక్తి-తెనాలి

పేద, బలహీన వర్గాలకు, రైతులకు ఎన్టీఆర్ అండగా నిలిచారని కొత్త రమేష్ అన్నారు. ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక పెన్షనర్స్ హోమ్‌లో ఎన్టీఆర్ రాజకీయ, నట జీవితంపై చర్చ జరిగింది. ముఖ్యవక్తగా పాల్గొన్న విశ్లేషకులు రమేష్ మాట్లాడుతూ రాజీకీయంగా ఎన్టీఆర్ పేదలకోసం చేపట్టిన సంక్షేమ పథకాలే గొప్పవన్నారు. అలాగే నటజీవితంలోనూ తనకు తానే సాటని కొనియాడారు. ఈ సంర్భ:గా పట్టణానికి చెందిన రంగస్థల కళాకారుడు గోవతోటి ఎలీషాను సత్కరించారు. కార్యక్రమంలో వి.భీమేశ్వరప్రసాద్, ఎం.కోటేశ్వరరావు, ఎం.రాఘవరావు, ఎన్టీఆర్ జగన్, పినపాటి రవీంద్ర, రత్నకుమార్, ఎం.నాగభూషణం పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం

జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

శ్రీకాకుళం జిల్లా రణస్థలిలో తమ పార్టీ నిర్వహించిన యువశక్తి సదస్సులో వైసిపి నేతల్లోనే భయం మొదలైందని జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు చెప్పారు. గుంటూరులోని జనసేన కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సిఎం జగన్, ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి మంత్రుల చేత పవన్ పై విమర్శలు చేయించడం తప్ప ఏమీ చేయలేరని అన్నారు. మంత్రులు, నాయకులు ఉత్తరాంధ్ర గురించి సంబంధం లేని మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. మంత్రి సిదిరి అప్పల రాజు ఇప్పటివరకు జనాలకు కనపడకుండా ఉత్తరాంధ్ర లో తిరుగుతూ కోట్లరూపాయలు దోపిడీకి తెరతీసాడని అన్నారు. ఉత్తరాంధ్ర వెనకపడిందని అనేమాటను పలకడానికి మంత్రులు, వైసిపి నాయకులకు సిగ్గుగా లేదా? అని ప్రశ్నించారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు బీదరికం గురించి మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు. అంబటి రాంబాబు లాటరీలు టిక్కెట్లు అమ్ముతుంటే కోర్టు నుంచి కేసు నమోదు చేసిన తర్వాత కూడా మరల ,ఇంకోసారి లాటరీ టికెట్స్ అమ్మడం చూశామని ఆయన్ను ఇంతటితో వదిలేది లేదన్నారు.

ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



గర్భిణులకు వైఎస్ఆర్ కిట్లు పంపిణీ చేస్తున్న సూపర్వైజర్ జరీనా



మెల్లంపూడిలో బహుమతి ప్రదానం

ప్రజాశక్తి - పెదనందిపాడు, పెదనందిపాడు రూరల్

సంక్రాంతి సందర్భంగా రావిపాడు, వరగాని గ్రామాల అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలకు భోగి పళ్లు పోశారు. గర్భిణులకు వైఎస్ఆర్ కిట్లు అందజేశారు. వారితో అంగన్వాడీ కేంద్రాల్లో మొక్కలు నాటించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సెక్టార్ సూపర్‌వైజర్ ఎండి జరీనా, అంగన్వాడీలు కే శ్రీదేవి, సిహెచ్ అనిత పాల్గొన్నారు.

నేడు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పోటీలు

దేవాదాయ ధర్మాదాయ శాఖ ఊర చెరువు కొప్పర్రు గ్రామం, కొమ్మరాజు సుబ్బరాజు గారి ధర్మ చెరువు గోగులమూడి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణ అధికారి కారుమూరి నర్సిరెడ్డి తెలిపారు. ముగ్గుల పోటీలు, టాక్టర్ ట్రాలీ రివర్స్, కబడ్డీ, పరుగు పందెం పోటీలు శనివారం భోగి పండుగ రోజు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఆటకు మూడు బహుమతులు అందజేస్తామని తెలిపారు. గ్రామ పెద్దల సహకారంతో మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ గొల్లపూడి విజయవాడ వారి ఆధ్వర్యంలో ఈ ఆటలు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15వ తారీకు సంక్రాంతి రోజు బహుమతులు ప్రధానం ఉంటుందని, ఇతర వివరములు కొరకు కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయంలో సంప్రదించాలని సూచిం చారు.

నేటినుండి సంక్రాంతి పోటీలు ప్రారంభం

కామ్రేడ్ కొల్లా వెంకయ్య మెమోరియల్ వారు 15వ తేదీన సంక్రాంతి పండుగ సందర్భంగా,గ్రామీణ క్రీడల పోటీలు నిర్వహిస్తున్నట్లు నల్లమడరైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్ రావు తెలిపారు ఉదయం 10 గంటలకు సైకిల్ స్లో పందెం .కాలితో కొబ్బరికాయ విసరడం, సాయంత్రం 4 గంటలకు, మహిళలకు మ్యూజికల్ చైర్స్, అనంతరం చెవుల రాము బృందం వారిచే కర్ర సాము ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రం స్థాయిలో మహిళల కర్ర సాము పోటీలలో బంగారు పతకాలు సాధించిన మహిళ ల చే ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ. ప్రదర్శన అనంతరం విజేతలకు బహుమతులు చేస్తామన్నారు... స్థానిక సేవ శక్తి వారి ఆధ్వర్యంలో 14 .15 .16 తేదీల్లో యువతకు మహిళలకు ప్రత్యేక పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు కొమ్మినేని గోపి సిహెచ్ లోకేష్ తెలిపారు.

రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : ఎంటిఎంసి పరిధిలోని మెల్లంపూడి గ్రామంలో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలను శుక్రవారం ఎంపీపీ స్కూల్ వద్ద నిర్వహించారు. సుమారు 200 మంది మహిళలు 28 గ్రూపులుగా ఏర్పడి ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. విప్రో కంపెనీ సంతూర్ సోప్ వారి సౌజన్యంతో ఈ పోటీలను నిర్వహించినట్లు రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ డిస్టిక్ అసిస్టెంట్ గవర్నర్ జి వెంకటరత్నం, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి కార్యదర్శి కాట్రగడ్డ శివన్నారా యణ, రోటరీ క్లబ్ సభ్యులు శెట్టి రామకష్ణ, ఆదర్శ రైతు ఆళ్ల వెంకటప్ప రెడ్డి, సంతూర్ ఆథరైజర్ డిస్ట్రిబ్యూటర్ వీరిశెట్టి నరసింహారావు, చంద్రబాబులా రెడ్డి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతులకు పనిముట్లు పంపిణీ

సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలోని రైతులకు వ్యవసాయ పనిముట్లు టార్చ్ లైట్లు, పలుగులు, టార్ఫలిన్ పట్టాలను రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి నిర్వాహకులు అందజేశారు.

మున్సిపల్ వర్కర్స్ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తాడేపల్లి : మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ముద్రించిన 2023 కేలండర్‌ను తాడేపల్లి మున్సిపల్ వర్కర్స్ సమక్షంలో సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పూర్వపు కాలపు పోరాటాల ద్వారానే కార్మికులు తమ హక్కులు సాధించుకోగలుగుతారని చెప్పారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు కొండయ్య, సిమోన్, విమల, రమణ, మరియమ్మ, వినయ్ పాల్గొన్నారు. **మంగళగిరి :** మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ముద్రించిన కేలండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, యూనియన్ నాయకులు ఎం శ్రీను, మంగయ్య, కే భారతి, కే గోపి, కే అంజయ్య పాల్గొన్నారు.



తాడేపల్లిలో



మంగళగిరిలో

నాణ్యమైన వైద్యసేవలందించాలి

పిహెచ్‌సి పరిశీలించిన రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ విజయలక్ష్మి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్



పట్టణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలందించడానికి పట్టణ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశామని అర్బన్‌హెల్త్ మిషన్ స్టేట్ నోడల్ అధికారి డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం మంగళగిరి మండలం ఆత్మకూరు గణపతి నగర్ లోని డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను క్వాలిటీ టీం సభ్యులతో కలసి ఆమె తనిఖీ చేశారు. హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ అనూషను అడిగి పలు విషయాలు తెలుసుకున్నారు. అనంతరం విజయలక్ష్మి మాట్లాడారు. మరింత మెరుగైన సేవలందించడానికి హెల్త్ సెంటర్లో అర్థో, జనరల్ సర్జన్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. అల్ట్రాసౌండ్ టెస్ట్ సదుపాయం కూడా హెల్త్ సెంటర్లో ఏర్పాటు చేయడం జరిగిందని,ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు హెల్త్ సెంటర్లో వైద్యులు మంచి సేవలు అందిస్తున్నారని గర్భిణులు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ వెంకట రవికిరణ్, హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ పీ అనూష, ఆర్థో స్పెషలిస్ట్ డాక్టర్ డాక్టర్ ఆలా హేమంత్, జనరల్ సర్జన్ డాక్టర్ పి ప్రభాకర్, సూపర్వైజర్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సిబ్బంది నియామకం

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉండవల్లి సెంటర్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తాడేపల్లి సిఐ సాంబశివరావు శుక్రవారం నుండి అదనంగా సిబ్బందిని నియమించారు. గురువారం ఈ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీ ఏర్పడి గంటల తరబడి వాహనాలు నిలిచిపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. భవిష్యత్తులో ఉండవల్లి సెంటర్, ప్రకాశం బ్యారేజ్, స్క్యూబ్రిడ్జి ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లుఆయన వెల్లడించారు.

శరద్ యాదవ్ మృతికి సంతాపం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మాజీ కేంద్ర మంత్రి, సోషలిస్ట్ నాయకుడు శరద్ యాదవ్ మతికి కాంగ్రెస్స్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం పాల్ విజయ కుమార్ శుక్రవారం సంతాపం వ్యక్తం చేశారు. ప్రముఖ సోషలిస్ట్ నాయకులు డాక్టర్ రామ్ మనోహర్ లోహియా స్ఫూర్తితో రాజకీయాలలోకి వచ్చిన మాజీ కేంద్రమంత్రి శరద్ యాదవ్ మాజీ కేంద్రమంత్రులు, సోషలిస్ట్ నాయకులు ప్రొఫెసర్ మధు దండా వతే,జార్జి ఫెర్నాండెజ్ తో పాటు బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తో కలిసి దేశంలో జరిగిన పలు ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని,శరద్ యాదవ్ సుదీర్ఘ కాలం పనిచేసిన పార్లమెంట్ మెంబర్ గా దేశ,ప్రజా సమస్యల మీద పార్లమెంట్లో తమ గళం వినిపించారని గడ్డం పాల్ విజయ కుమార్ నివాళులు అర్పించారు. శరద్ యాదవ్ మతి దేశానికి తీరని లోటని పాల్ అన్నారు.

విద్యుత్ వైర్లను గమనించాలి : ఇఇ

ప్రజాశక్తి-తెనాలి

సంక్రాంతి సంబరాల్లో పిల్లలు, పెద్దలు గాలి పటాలు ఎగురవేయటం ఓ సరదా అని, అయితే విద్యుత్ వైర్లతో పొంచిఉన్న ప్రమాదాన్ని ప్రజలు దృష్టిలో ఉంచుకోవాలని విద్యుత్ ఈఈ వివి.చిరంజీవి చెప్పారు. చెంచుపేట విద్యుత్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ వైర్లలో చిక్కుకున్న గాలపటాలను తొలగించే ప్రయత్నం ప్రమాదకరమన్నారు. పిల్లలు గాలిపటాలు ఎగురవేసేటపుడు పెద్దవాళ్లు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

లీజుకు ఆర్టీసీ స్థలాలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి ఆర్టీసి డిపో పరిధిలో కాళీగా ఉన్న స్థలాలను 15 సంవత్సరాల లీజుకు దరఖాస్తులు కోరుతున్నట్లు డిపో మేనేజర్ రాజశేఖర్ శుక్రవారం తెలిపారు. నిరుద్యోగులకు చక్కటి అవకాశమని, సబ్ లీజుకు ఇచ్చుకునే సదుపాయం కూడా ఉందన్నారు. వ్యాపార దృక్పదం ఉన్నవారు వివరాలకు డిపో కార్యాలయంలోగాని, ఈనెల 25న నెల్లూరు ఆర్ఎం ఆఫీసులో 11 గంటలకు జరిగే మీటింగ్‌కు హాజరుకావాలన్నారు.



రోడ్డు భద్రతపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో రాష్ట్రంలో ఈ నెల 11 నుంచి 17 వరకు జరుగుతున్న రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రపంచ మానవ హక్కుల సమితి, బీసీ సంక్షేమ సంఘం, విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం "స్వచ్ఛత పక్వాడ" అనే నినాదంతో వాహనచోదకులకు అవగాహన సదస్సు నిర్వహించి, అనంతరం నగరంలో ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, పట్టణ, రూరల్ ఎస్ఐలు మహేంద్ర, సురేష్ బాబు హాజరయ్యారు. ర్యాలీ అంబేద్కర్ సెంటర్ నుండి ప్రారంభమై కొత్త బస్టాండ్ సెంటర్, గౌతమ బుద్ధ రోడ్ మీదగా పాత బస్టాండ్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, ప్రపంచ మానవ హక్కుల సమితి నేషనల్ చైర్మన్ రావూరి బాలరాజు, డిస్ట్రిక్ట్ ఉమెన్ సెల్ చైర్ పర్సన్ కాగితాల స్వాతి, తిరువీధుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ల వారీగా రహస్యభేటి

వైసిపి పరిశీలకులతో పాటు పాల్గొన్న పి.కె.టీం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



గుంటూరు పశ్చిమ నియోజకవర్గం వైసిపి కీలక సమావేశం శుక్రవారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లో జరిగింది. సమావేశం తరువాత డివిజన్ల వారీగా కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, స్థానిక శాసనసభ్యులు మద్దాలి గిరి, మిర్చి యార్డుచైర్మన్ చంద్రగిరి ఏసురత్నం తదితరులతో కలిసి జిల్లా సమన్వయకర్తలు, పరిశీలకులు, ప్రశాంత్ కిషోర్ బృందానికి చెందిన ఐ.ప్యాక్ టీం సభ్యులు అంతర్గత భేటిలో పాల్గొన్నారు. డివిజన్ల వారీగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా గుంటూరులో చేపట్టిన అభివృద్ధిపనులు, కార్పొరేటర్ల పనితీరుపై వచ్చిన ఫిర్యాదులపై కూడా ఈ భేటిలో చర్చించినట్లు తెలిసింది. అంతకుముందే ఎమ్మెల్యే మద్దాలి గిరి కార్యాలయం బయట జరిగిన కార్యకర్తలు, నాయకుల సమావేశంలో రాజ్య సభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి పేద, మధ్య తరగతి ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని పిలుపు నిచ్చారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్, నియోజకవర్గ పరిశీలకులు షరీఫ్ పాల్గొన్నారు. అయోధ్య రామిరెడ్డి, 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని తెలిపారు.. ప్రభుత్వం అందించే అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో సచివాలయ కన్వీనర్లు, గ్రామ సారథులు క్షేత్రస్థాయిలో పాల్గొని మన పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడం కోసం ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రానున్న 2024 ఎన్నికల్లో నగర పశ్చిమ నియోజకవర్గంలో కూడా వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేయాలన్నారు.

పారా స్పోర్ట్స్‌లో బాలమురళీకృష్ణకు పతకాలు

ప్రజాశక్తి-గుంటూరు


బాలమురళి కృష్ణను అభినందిస్తున్న మేయర్

పారా స్పోర్ట్స్‌లో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్స్‌లో పలు మెడల్స్ సాధించిన సాగి వెంకటబాలమురళికష్ణను నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు అభినందించారు. ఈనెల 11న వైజాగ్‌లో నిర్వహించిన 5వ రాష్ట్ర జూనియర్, సబ్‌జూనియర్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో గుంటూరు నగరానికి చెందిన బాలమురళికష్ణ జావలిన్‌లో గోల్డ్, డిస్కస్‌త్రోలో సిల్వర్, షాట్‌పుట్‌లో బ్రాంజ్ మెడల్ సాధించాడు. శుక్రవారం ఎన్‌టిఆర్ స్టేడియంలో మేయర్ అభినందించారు. బాలమురళికష్ణ భవిష్యత్‌లో ఇంకా ఎన్నో ఛాంపియన్ షిప్‌లలో పాల్గొని గోల్డ్ మెడల్స్ సాధించాలని ఆకాంక్షించారు.

ఉత్సాహంగా ముగ్గులు, మ్యూజికల్స్ చైర్స్ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు


ముగ్గులను పరిశీలిస్తున్న జెసి, మేయర్, కమిషనర్ తదితరులు

జిఎంసి ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా శుక్రవారం ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, మిమిక్రీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో చిన్నా పెద్ద తేడా లేకుండా మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. రెండో రోజు సంబరాల్లో జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను నేటి తరానికి తెలియచెప్పటానికి ఇటువంటి సంబరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. నాటి సాంప్రదాయాలు ప్రజల్లో ఐక్యత, సహద్భావ వాతావరణం కల్పించేవని, అలాగే ముగ్గు, ఇంటి పరిశరాల పరిశుభ్రం ద్వారా ఆరోగ్య రక్షణకు కూడా దోహదం చేసేవన్నారు. మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు మాట్లాడుతూ 14, 15తేదీల్లో సినీ, టి.వి కళాకారులచే సంగీత విభావరి ఉంటుందని తెలిపారు. కమీషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ రోజు వారి పనులతో ఒత్తిడిలో ఉండే వారికి సంబరాలు, నూతన ఉత్సాహాన్ని ఇస్తాయని తెలిపారు. అనంతరం ముగ్గుల మరియు మ్యూజికల్ చైర్స్ లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు. ముగ్గుల పోటీలో మొదటి మూడు స్తానాల్లో మాధవి, మాధవి లతా, సుజాత నిలిచారు. అలాగే మ్యూజికల్ చైర్స్ విభాగంలో మొదటి మూడు స్తానాలలో అరుణ కుమారి, పద్మావతి, అనూషలు గెలుపొందారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు నిమ్మల వెంకటరమణ, మహమ్మద్ అబిద్‌బాష, డిప్యూటీ కమిషనర్లు టి.వెంకట కృష్ణయ్య, బి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు రేపు స్కాలర్‌షిప్‌లు

ప్రజాశక్తి-గుంటూరు


సమావేశంలో మాట్లాడుతున్న బసవపున్నయ్య

ప్రభుత్వ సహాయం పొందని పేద, ప్రతిభ కలిగిన అన్ని సామాజిక తరగతులకు చెందిన ఉన్నత విద్యను అభ్యసించుచున్న విద్యార్థులకు ఈనెల 15న డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్లో స్కాలర్‌షిప్‌లు అందచేస్తున్నట్లు శ్రీ కాకతీయ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ కె.బసవపున్నయ్య తెలిపారు. శుక్రవారం కెఎల్‌పి స్కూల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 19 సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా స్కాలర్‌షిప్‌లు అందచేస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది దరఖాస్తులు స్వీకరించి, వారిలో సుమారు 300 మందిని ఎంపిక చేశామన్నారు. వీరికి సుమారు రూ.35 లక్షలు స్కాలర్‌షిప్పులు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ ఇన్వెస్టిగేషన్స్ ఇన్‌కంట్యాక్స్ జాస్తి కృష్ణకిషోర్, మాజీ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు అతిథులుగా హాజరవుతున్నారన్నారు.

కోడి పందేల నిరోధానికి చర్యలు

మండలాలు, డివిజన్ల వారీగా పర్యవేక్షణ బృందాలు : కలెక్టర్

ప్రజాశక్తి - గుంటూరు : హైకోర్టు ఉత్తర్వుల మేరకు 'ప్రివెన్షన్ ఆఫ్ క్రూయాల్టీ టు యానిమల్ యాక్ట్ 1960', 'ఏపీ గేమింగ్ యాక్ట్ 1972' నిబంధనల అమలులో భాగంగా సంక్రాంతి సందర్భంగా జిల్లాలో కోడి పందేలను నిరోధించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోడిపందేలు జరగకుండా పర్యవేక్షణకు మండలాలు, రెవెన్యూ డివిజన్ల వారీగా పోలీసు, రెవెన్యూ అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. గతంలో జరిగిన ఘటనలను దృష్టిలో పెట్టుకొని ఏ మండలాల్లో కోడి పందేలు జరుగుతాయో వాటిపై గట్టి నిఘా పెట్టాలని రెవెన్యూ, పోలీసు శాఖలను ఆదేశించారు. ఒక్కో మండలానికి తహశీల్దార్ నేతృత్వంలో ఎస్ఐ, కానిస్టేబుళ్లు, జీవరక్ష సంఘం, జంతు సంక్షేమ సంఘాల ప్రతినిధులతో బృందాలను నియమించినట్లు తెలిపారు. గుంటూరు తూర్పు, పశ్చిమ, మేడికొండూరు, పెదకాకాని, పెదనందిపాడు, పిరంగిపురం, ప్రత్తిపాడు, తాడికొండ, తుళ్లూరు, వట్టిచెరుకూరు, చేబ్రోలు, దుగ్గిరాల, కాకుమాను, కొల్లిపర, పొన్నూరు, తాడేపల్లి, తెనాలి, మంగళగిరికి బృందాలను నియమించి నట్లు వివరించారు. ఈ బృందాలు ఒక ఫొటోగ్రాఫర్‌ను నియమించుకొని తక్షణమే నిఘా పెట్టాలని ఆదేశించారు. గుంటూరు, తెనాలి డివిజన్లకు వేర్వేరుగా కమిటీలను నియమించారు. గుంటూరు డివిజన్ కమిటీకి ఆర్డీవో ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌డీపీవో నార్త్, సౌత్, ఈస్టు, వెస్టులను నియమించారు. తెనాలి డివిజన్ కమిటీలో సబ్ కలెక్టర్ గీతాంజలిశర్మ, ఎస్‌డీపీవో తెనాలి, గుంటూరు సౌత్‌లను నియమించారు. కోడి పందేల విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు పక్కాగా అమలు జరిగేలా చూడాలని ఎస్పీ, మున్సిపల్ కమిషనర్‌ను, పశుసంవర్ధక శాఖ జేడీలకు సూచించారు. ఈ నెల 18వ తేదీ వరకు నిఘా బృందాలు పర్యవేక్షించాలని, దాడుల్లో సీజ్ చేసిన నగదు, కోడి కత్తులు వంటివి వేదికల రూపంలో అందించాలని ఆదేశించారు.

జీవో ఒకటి రద్దు చేయాల్సిందే

కలెక్టరేట్‌లో ప్రజా సంఘాల నిరసన

జెసి రాజకుమారికి వినతిపత్రం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

భావ ప్రకటన హక్కులను కాలరాచే విధంగా ఉన్న జీవో నెంబర్ 1 వెంటనే రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్ వద్ద వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన జరిగింది. అనంతరం బహుజన ప్రజా సంఘాల ప్రతినిధులు జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారికి వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రాన్ని ప్రభుత్వానికి పంపుతామని సంఘాల నాయకులకు జెసి తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక న్యాయ కేంద్రం రాష్ట్ర కన్వీనర్, హైకోర్టు న్యాయవాది వై.కోటేశ్వరరావు మాట్లాడుతూ జివో నెంబరు ఒకటిలో అప్రజాస్వామిక నిరంకుశ అంశాలు ఉన్నాయన్నారు. సభలు, ప్రదర్శనలపై నిషేధం అనే మాట లేదని పోలీసు అధికారులు ఇస్తున్న వివరణసరికాదన్నారు. నిషేధం అనే పదం లేకున్నా నివారించడం అనే పదం ద్వారా తమకి ఇష్టం లేనివారు సభలు సమావేశాలు జరగకుండా అనుమతి నిరాకరించే అవకాశం ఉందన్నారు.


ప్రజా సంఘాల నాయకులను ఉద్దేశించి మాట్లాడుతున్న వై.కె

ప్రజలు తరపున పోరాడే ప్రతిపక్షాల నియంత్రించడం కోసమే ఈ జీవో తెచ్చారని తెలిపారు.బహుజన ప్రజా సంఘాలకు చెందిన జూపూడి శ్రీనివాసరావు, జి.ఆర్.భగత్ సింగ్, గంటా ప్రభుదాస్, పాటిబండ్ల కోటేశ్వరరావు, డి.ప్రకాష్, తాటికొండ నరసింహారావు, పివి రమణయ్య, తోట కోటేశ్వరరావు, షేక్ ఖాదర్ బాబా, వేంపాటి విజయలక్ష్మీ, బత్తుల వీరాస్వామి, లింగాల వెంకటసాయి, దావులూరి కుమార్, ఎం.వి.కృష్ణ, యు.గనిరాజు, టి.నాగేశ్వరరావు, ఎన్.శివయ్య, ఎన్.నీలాంభరం, ఎస్‌కె హసీబ్, ఈ.ఉమామహేశ్వరరావు, వి.సాంబయ్య, జె.శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

నగర కమిషనర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి-గుంటూరు :



జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, హౌసింగ్, నగరపాలక సంస్థ అధికారులను నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. శుక్రవారం జిఎంసి కాన్ఫరెన్స్ హాల్లో ఇంజినీరింగ్, హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణం, స్వచ్ఛ సర్వేక్షణ్, అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని, లబ్ధిదారులు ఇళ్ళ నిర్మాణం చేసుకునేలా సచివాలయ కార్యదర్శులు, నోడల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఉగాది నాటికి ప్రతి లే అవుట్ లో ఇళ్ళ గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో భాగంగా టాయ్‌లెట్ 2.1 మేరకు నగరంలోని పబ్లిక్ టాయ్ లెట్స్ మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని, టాయ్‌లెట్స్ వద్ద వాష్ బేసిన్స్ ఏర్పాటు చేయాలని ఏఈలను ఆదేశించారు. పొన్నూరు రోడ్ లోని మెటీరియల్ రికవరి ఫెసిలిటి కేంద్రం సర్వే చేసి, కాంపౌండ్ వాల్ నిర్మాణ ప్రతిపాదనలు పంపాలని డి.ఈ.ఈ.ని ఆదేశిచారు. గోరంట్ల కొండ మీద రిజర్వాయర్ పనులు ఈ నెలలో పూర్తి చేయాలన్నారు. అరండల్‌పేట పార్క్‌లో వ్యర్థాలతో బొమ్మలు తయారు చేయించి మోడల్‌గా ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, ఎస్.ఈ. భాస్కర్, హౌసింగ్ పి.డి. సాయినాద్ కుమార్, ఈ.ఈ.లు సుందర్రామిరెడ్డి, కొండారెడ్డి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ అసిస్టెంట్ల భర్తీకి కౌన్సెలింగ్

ప్రజాశక్తి-గుంటూరు

ఉన్నత పాఠశాలల్లో అవసరం ఉన్న స్కూల్ అసిస్టెంట్ పోస్టులను సీనియర్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులతో నింపటానికి శుక్రవారం గుంటూరు డిఇఒ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ కౌన్సెలింగ్ ద్వారా స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీషు 135, గణితం 54, బయోలాజికల్ సైన్స్ 37 పోస్టులను భర్తీ చేసినట్లు డిఇఒ పి.శైలజ తెలిపారు. కౌన్సెలింగ్‌ను గుంటూరు ఉప విద్యాశాఖాధికారి కె.సుధాకర్‌రెడ్డి, సీనియర్ హెచ్‌ఎంలు ఎ.తిరుమలేష్, యస్‌విఆర్ ప్రసాద్, జె.రమేష్ కుమార్, కె.వి.రామిరెడ్డి, ఉర్దూ డిఐ ఖాసిం తదితరులు పర్యవేక్షించారు.

భారీగా పెంచిన రోడ్డు ట్యాక్స్‌ను ప్రభుత్వం విరమించుకోవాలి

గుంటూరులో ధర్నా, తెనాలిలో నిరసనలో నాయకుల డిమాండ్



గుంటూరులో జిల్లా ఉపరవాణా కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న నాయకులు, కార్మికులు


తెనాలిలో అసోసియేషన్ కార్యాలయం వద్ద నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

త్రైమాసిక పన్నును భారీగా పెంచుతూ ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ఉపరవాణా కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.లక్ష్మణరావు, నన్నపనేని శివాజీ, గౌరవాధ్యక్షులు షేక్.మస్తాన్‌వలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాలుగా రవాణా రంగంపై పెనాల్టీలు, గ్రీన్స్ ట్యాక్స్, చలానా ఫీజులు, భారీ అపరాధ రుసుం ద్వారా వేల కోట్లు భారం మోపిందన్నారు. ఇప్పుడు త్రైమాసిక పన్నును 30 శాతం దాకా భారీగా పెంచటం వల్ల ట్యాక్సీలు చెల్లించలేక వాహనాలు అమ్ముకోవటం వల్ల రవాణా రంగం పూర్తిగా దివాళా తీసే పరిస్థితి వచ్చిందన్నారు. లారీలు, ట్యాక్సీలపై ఆధారపడి జీవిస్తున్న డ్రైవర్లు రోడ్డున పడే ప్రమాదం వచ్చిందన్నారు. పాదయాత్రలో రవాణా రంగాన్ని ఆదుకుంటామని జగన్మోహన్‌రెడ్డి రవాణా రంగంపై ముప్పేట దాడి చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం డిటిసికి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు గండికోట శంకర్, వేముల శ్రీను, కె.కోటేశ్వర రావు, వాసు, ఖాసిం, మదన్, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి: ప్రభుత్వం అపరిమితంగా పెంచిన రోడ్ ట్యాక్స్‌ను తక్షణమే విరమించుకోవాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజి డిమాండ్ చేశారు. పట్టణంలోని విఎస్ఆర్ కళాశాల ఎదురుగా ఉన్న ఫ్రెండ్స్ మిని లారీ అసోసియేషన్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివాజి మాట్లాడుతూ జీవో నెంబర్ 21 ప్రకారం అన్ని చలాన్ల రుసుములు పెంచేశారన్నారు. 30శాతం పెంచిన రోడ్ ట్యాక్స్‌ను తక్షణమే ప్రభుత్వం విరమంచుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కరీమ, తిరుమలరెడ్డి, రైతు సంఘం నాయకులు ములకా శివసాంబిరెడ్డి, మీరాఖాన్, టి.కృష్ణ, షేక్ భాషా, నరశింహారావు, జిలాని, హరిశంకరరావు పాల్గొన్నారు.